

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com



నేడు భూపాలపల్లికి కేసీఆర్ రాక

- ఆశీర్వాద సభలో పాల్గొననున్న సీఎం
- బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వెనుక ఏర్పాట్లు
- సభా స్థలి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర, ఎమ్మెల్సీ సారయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి రానున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా భూపాలపల్లిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొననున్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ మంచిర్యాల, రామగుండం, భూపాలపల్లి, ములుగు ప్రాంతాల్లో జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటారు. ఈ మేరకు భూపాలపల్లిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యా లయం వెనుక గల ఖాళీ స్థలంలో సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం సభా స్థలి పనులు ప్రారంభం అయ్యాయి. గురువారం మ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య ఏర్పాట్ల ను పరిశీలించారు.

సభను విజయవంతం చేయాలి - ఎమ్మెల్యే గండ్ర

నేడు భూపాలపల్లిలో జరగబోయే బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కలిసి సభాస్థలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారని, లక్ష మంది హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్ర జలు బీఆర్ఎస్ కు గ్రామగ్రామాన బ్రహ్మరథం పడుతున్నారని, ఈ క్రమంలోనే కేసీఆర్ ఎక్కడ సభ నిర్వహించినా వి జయవంతం అవుతున్నదన్నారు. కేసీఆర్ పథకాలపై ప్రజ లు సంతోషంగా ఉన్నారని. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కేసీఆర్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ప్రజలను సభా స్థలికి తరలించేలా శ్రేణులు కృషి చేయాలన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గం వెంకటరాణి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, తదితరులు ఉన్నారు.

నేడు ములుగుకు కేసీఆర్ రాక..

- ఏరాట్లను పనులు పరిశీలించిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి

నవతెలంగాణ- ములుగు

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతి తరుపున ప్రచారం నిర్వహిం చేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ నేడు (శుక్రవారం)ములుగు జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు స్టేడియంలో ఎన్నికల ప్రచార సభను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాకు సంబంధించిన బీఆర్ఎస్ శ్రేణులు బారీ ఎత్తున ఏర్పాట్లను పూర్తి చేశారు.నియోజక వర్గంలోని 9 మండలాల నుంచి లక్ష మందిని సభకు తరిలించెందుకు ఏర్పాట్లలో పార్టీ శ్రేణులు నిమగ్నమై ఉన్నారు.సభకు తరలించేందుకు ఆయా మండలాలలో పార్టీ శ్రేణులు, మండల నాయకులు సిద్ధం అయ్యారు ఇదిలా ఉండగా వాయుగుండం కారణంగా వాతావరణంలో మార్పులు వచ్చాయి.దీంతో సీఎం కెసిఆర్ ప్రత్యేక చాపర్ ద్వారా

▸ మిగతా 2లో...



నేడు తొర్రూరుకు ప్రియాంక గాంధీ రాక

- కాంగ్రెస విజయభేరి సభ విజయవతం చేయాలి
- నేను చర్లపాలెం ముద్దుబిడ్డను : డాక్టర్ రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

నేను మీ వాడిని.. మీకోసం వచ్చా.. ఈ ప్రాంతం వాడిని... ప్రజల సమస్యలు తెలిసిన వాడివి... రాజకీయాలపై కోసం ఇదంతా చేయడం లేదు. ప్రజల కోసం చేస్తున్నానని ఎన్నారై చర్లపాలెం వాస్తవ్యుడు డాక్టర్ హనుమాన్ల రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి అనుమానుల ఝాన్సీ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం ఈ ప్రాంత అభివృద్ధికి కోట్ల రూపాయలు వెచ్చించి స్వచ్ఛం దంగా అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. ఏదో ఆశించి రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ఝాన్సీ రెడ్డికి భారత పౌరసత్వం రాకుండా ఒక దుష్టశక్తి కుట్ర చేసిందన్నారు. మాజీ ఎంపీ రాజయ్య మాట్లాడుతూ పాలకుర్తి నియోజ కవర్గం గెలుపు ఖాయం అన్నారు. ఈ ప్రాంతానికి వారు ఎన్నో సేవలు చేశారని తెలిపారు. హనుమాన్ ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ గెలుపు ఖాయమని అధిక మెజారిటీ కోసం కృషి చేస్తున్నామని అన్నారు. నవంబర్ 30వ తేదీన నిర్భయంగా ఓటు వేయాలని కోరారు. ఎలాంటి సమస్యలైనా మా దృష్టికి తీసుకురావాలని అ న్నారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అనుమాండ్ల యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మా కుటుంబంపై ఆరోపణలు చేసిన వారికి మా మామ అనుమాండ్ల రాజేందర్ రెడ్డి రాకతో సమాధానం చెప్పినట్లు అయింద న్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, సంక్షేమ పథకాలు రావని అంటున్నారని ప్రజలు నమ్మవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, పాలకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఎంప్లాయిమెంట్ కల్పిస్తామని అన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.



నేడు ప్రియాంక గాంధీ రాక..

నేడు (శుక్రవారం) ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తొర్రూరులో జరుగు కాంగ్రెస్ విజయభేరి సభకు హాజరవుతారని,

▸ మిగతా 2లో...


ఔను..వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..

- కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి విజయానికి సహకరిస్తానని, పార్టీ టికెట్ ఆశించి భంగపడ్డ డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ప్రకటించారు. ఎఐసిసి నేతలు 'జంగా'తో హైద్రాబాద్‌లో చర్చలు జరిపిన నేపథ్యంలో బుధవారం రాత్రి నాయినిరాజేందర్‌రెడ్డి, జంగా రాఘవరెడ్డి కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వరంగల్





పశ్చిమ కాంగ్రెస్ పార్టీ టికెట్‌నాశించి భంగపడ్డ 'జంగా' నామినేషన్ సైతం దాఖలు చేసిన విషయం విదితమే. పార్టీ రాష్ట్ర నేతల ఆదేశాలతో నామినేషన్ ఉపసంహరించుకున్న 'జంగా' ఎట్టకేలకు ఎఐసిసి నేతల హామి మేరకు వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ అభ్యర్థి 'నాయిని' విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. ఇప్పటికే ఆయన అనుచరులు గత మూడు, నాలుగు రోజులుగా 'నాయిని' ప్రచారంలో పాల్గొంటున్న విషయం విధితమే. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ రాజకీయాల్లో బుధవారం కీలక పరిణామం

▸ మిగతా 2లో...

ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు
- సత్యనారాయణరావును ఆదరించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని అందుకే గద్దె దించాలని,ఎమ్మెల్యేగా నన్ను ఆదరించిగెలిపిస్తే గెలిచిన వెంటనే 280 సర్వేనెంబర్‌లో గుడిసెలు వేసుకున్న భూపాలపల్లి, భగత్ సింగ్ కాలనీ వాసులకు పట్టాలు ఇప్పిస్తాన ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక కొమురయ్య భవన్‌లో



▸ మిగతా 2లో...

నన్ను ఆదరించడండి

ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడుతా

సీపీఎం అభ్యర్థి మోకు కనకారెడ్డి



▸ 5లో...

బీఆర్ఎస్ రైతుల పక్షపాతి


ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు



▸ 5లో...

స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేద్దాం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి



▸ 5లో...

అనుదినం... జనస్వరం

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం నవంబర్ 24, 2023 www.navatelangana.com

పోలీసుల ఫ్లాగ్ మార్చ్...

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలో చిట్యాల సిఐ వేణుచందర్, స్థానిక ఎస్సై శ్రీధర్, టేకుమట్ల ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి గురువారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసు అధికారులు, సిబ్బంది, సాయుధ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసం,ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామన్నారు. ఎన్నికల సమయంలో మద్యం, డబ్బు, ఏవిధమైన ప్రలోభాలకు లొంగకుండా భయ భ్రాంతులకు గురి కాకుండా ప్రజలు తమ విలువైన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు. మనకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వేరే ఇతర దేశాలలో లేదని కుల, మత, పేద, ధనిక అనే తేడాలేకుండా ఓటు హక్కు అనేది అందరికి సమానమన్నారు. ఓటు అనే పవిత్ర ఆయుధాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సీఐ శ్రీనివాస్, సుమారు 400 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తొర్రూరుకు ప్రియాంక గాంధీ రాక

నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయభేరిని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కాకిరాల హరి ప్రసాద్, గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, మెరుగు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మహిళలకు పెద్దపీట : నునావత్ రాధా

కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే మహిళలకు పెద్దపీట వేసిందని మహిళా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు లూనావత్ రాధా అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో మహిళలను చిన్నచూపు చూసింద న్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరు వైందన్నారు. వేలాదిమంది మ హిళలు హత్యలకు గురవుతున్న ప్రభుత్వం పట్టించు కోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇలాంటి అభివద్ధి జరగలేదన్నారు. పాలకుర్తిలో ఏకపక్షంగా పాలించి కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలని చూసిందన్నారు. ఎన్నికల్లో పాలకుర్తి కి సేవలు అందించే మంచి నాయకురాలు ఝాన్సీ రెడ్డి రావడం అదష్టమన్నారు.మహిళలు ఏకమైతే బిఆర్ఎస్ సునామీలో కొట్టుకు పోతుందన్నారు. పాలకుర్తిలో పాలించే నాయకుడు ఎర్రబెల్లి మహిళల పట్ల అసభ్యకరంగా వ్యవహరిస్తారని విమర్శించారు.మహిళలు మంచి స్థాయిలో ఉంటే ఓర్చుకోలేని దయాకర్ రావును మహిళలు ఏకమై పాలకుర్తి నుండి తరిమికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జరిగే ప్రియాంక గాంధీ విజయభేరి సభలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షుడు తోట వెంకన్న మాట్లాడుతూ అర్హులైన వారికి రేషన్ కార్డులు అందించడంలో బిఆ ర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.సంక్షేమ పథకాలు రావాలంటే రేషన్ కార్డులు అడుగుతున్నారని, సంక్షేమ పథకాలు రాకుండా ఉండాలంటే రేషన్ కార్డు ఇవ్వొద్దని ప్రభుత్వం నిర్ణయించుకుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇలాంటి ప్రభుత్వాన్ని తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి కోమళ్ల మంజుల, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, తొర్రూరు, పెద్దవంగర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, చిలక దేవేంద్రమ్మ, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, ముస్కు కవిత, పట్టణ అధ్యక్షురాలు రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు అభయం ఇచ్చిన ఝాన్సీ రెడ్డి

తొర్రూరు పట్టణంలో పనిచేస్తున్నహమాలీ కార్మికుల



సమస్యల పరిష్కరిస్తానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు రోడ్డు మీద పనిచేసే కార్మికులకు, అదే విధంగా బండ కార్మికులకు ,సివిల్ సప్లై కార్మికులకు దాదాపు 150 కుటుంబాల కార్మికులను కలుసుకొని, రేపు 30వ తేదీన జరగబోయే శాసనసభ ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినీ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరారు .అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని ,అదేవిధంగా మీకు మధ్యాహ్నం, సాయంత్రం మీరు విశ్రాంతి తీసుకోవడానికి కోసం ఒక వెయిటింగ్ హాలిని నిర్మించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఓమ బిక్షపతి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, రోడ్డు మీద కార్మికుల నాయకులు వీరన్న, అదేవిధంగా సివిల్ సప్లై నాయకులు ప్రభాకర్ ,బండ కార్మిక ఉపాధ్యక్షులు మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఔను..వాళ్లిద్దరూ ఒక్కటయ్యారు..

నుండి కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి ఎట్టకేలకు పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. బుధవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, జంగా రాఘవరెడ్డిని హైద్రాబాద్‌కు పిలిపించుకొని చర్చలు జరిపారు. పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు కాగానే తగిన ప్రాధాన్యతనిస్తామని హామినివ్వడంతో 'జంగా' మెత్తపడ్డారు. ఈ క్రమంలో హన్మకొండ డిసిసి భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పార్లమెంటు పరిశీలకులు రవీందర్‌రావు దాళ్వీ, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణల సమక్షంలో పార్టీ విజయానికి కృషి చేస్తానని ప్రకటించారు. దీంతో పార్టీ వర్గాల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఇది వరంగల్ పశ్చిమ నియోజకవర్గ రాజకీయాల్లో కీలక మలుపుగా రాజకీయ పరిశీలకులు అభివర్ణించారు.

బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ..

వరంగల్ పశ్చిమ కాంగ్రెస్ టికెట్‌నాశించి భంగపడ్డ జంగా రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డికి మద్దతు ఇవ్వరని అది మాకు లాభిస్తుందని భావించిన బిఆర్ఎస్ పార్టీ వర్గాలు ఈ పరిణామంతో నివ్వెరపోయాయి. ఈ పరిణామం బిఆర్ఎస్ అంచనాలను దెబ్బతీసిందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 'జంగా', బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు మంచి స్నేహితుడని, అంతర్గతంగా 'దాస్యం'కే మద్దతు ఇస్తాడని ప్రచారం జరిగింది. బుధవారం అనూహ్యమైన మలుపులు తిరిగి 'జంగా' బహిరంగంగానే 'నాయిని'కి మద్దతు ఇవ్వడం రాజకీయాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మరో 5 రోజులు మాత్రమే ప్రచారం చేయడానికి అవకాశముండడంతో ఇద్దరూ కలిసి ప్రచారం చేస్తే బాగుంటుందని పార్టీ సీనియర్లు అభిప్రాయపడ్డట్లు సమాచారం. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు సమిష్టిగా 'పశ్చిమ' నియోజకవర్గంలో ప్రచారం చేయడానికి కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఈ నేతలంతా బహిరంగంగా ఐక్యతను చాటితే నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు మంచి ఊపునిచ్చే అవకాశం లేకపోలేదు.

కాంగ్రెస్‌లో హర్షాతిరేకం..

'జంగా', 'నాయిని'కి మద్దతు ప్రకటించడంతో కాంగ్రెస్ వర్గాల్లో వున్న సందేహాలు పటాపంచలయ్యాయి. ఇప్పటి వరకు ఎక్కడో ఓ మూల అనుమానాలున్న నేతలు, కార్యకర్తలు ఈ కీలక పరిణామంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ 5 రోజుల ప్రచారంలో నేతలంతా కలిసి ప్రచారం చేస్తే పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చి పోలింగ్ నాటికి విజయావకాశాలను సునాయసంగా చేజిక్కించుకోవచ్చని పార్టీ నేతలు భావిస్తున్నారు. ఈ మేరకు ఇక్కడే మకాం వేసి పార్టీ ప్రచారాన్ని, నేతల మధ్య సమన్వయాన్ని పర్యవేక్షిస్తున్న ఎఐసిసి, టిపిసిసి నేతలు ఈ దిశగా పావులు కదిపే ప్రయత్నంలో వున్నారు. ఈ వ్యవహారం కొలిక్కి వస్తే కాంగ్రెస్ బలమైన శక్తిగా క్షేత్రస్థాయిలో ప్రజలకు కనిపించే అవకాశముంది. త్వరితగతిన ఇందుకు కాంగ్రెస్ అడుగులు వేయాల్సి వుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.



నేడు ములుగుకు కేసీఆర్ రాక..

వస్తుండడంతో వాతావరణ సహకరిస్తుందా లేదా అన్నా విషయాన్ని పార్టీ శ్రేణులు ఆలోచిస్తున్నారు. సీఎం కేసీఆర్ ములుగు నియోజక వర్గానికి ఎన్నికల ప్రచారంకు వస్తున్న సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డి ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించారు.దీనికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను భారీగా తరలిచెందుకు కావాల్సిన అన్ని రకాల ప్రయత్నాలను పూర్తి చేశారు.సీఎం మీటింగ్ కు సుమారు లక్ష మందిని తరలించేందుకు కావాల్సిన అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశారు.వారికి కావాల్సిన సదుపాయాలు మొదలగు వాటిని ఆయా ఇన్‌చార్జిల ద్వారా పూర్తి చేయించారు.

ఏర్పాట్లను పారిశీలించిన ఎస్పీ గౌస్ ఆలం

ములుగు జిల్లాకు సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా భద్రత ఏర్పాట్లను ఎస్పి గాష్ ఆలం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గాష్ ఆలం, డీఎస్పీ రవీందర్, ములుగు ఎస్సై వెంకటేశ్వర్, పస్రా ఎస్సై మస్తాన్ ,ములుగు 2వ ఎస్సై రామకృష్ణతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఎలిప్యాడ్ స్థలానికి చేరుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. వీఐపి, వీవీఐపి, మీడియా పాయింట్ లను పరిశీలించాగు.అనంతరం ఎలిప్యాడ్ వద్ద బాంబ్ స్క్వాడ్ తో తనిఖీ చేపట్టారు. సీఎం కేసీఆర్ కార్యక్రమంలో భాగంగా భద్రతకు గాను పోలీస్ శాఖ తరుపున సివిల్,సిఆర్పిఎస్, ఏఆర్ ,స్పెషల్ పార్టీ లు భద్రతకు గాను 600 మంది పాల్గొనున్నారు.పార్కింగ్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న పోలీస్‌శాఖ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను పూర్తి చేశారు.అలాగే సభా చుట్టూ ప్రక్కల పార్కింగ్ స్థలం కోసం చదును చేశారు. సీఎం కెసిఆర్ ములుగు కు వచ్చి వెల్లెంత వరకు జిల్లా ఎస్పీ దగ్గర నుంచి ఏర్పాట్లను చూడనున్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన బీఆర్ఎస్

కాంగ్రెస్, సీపీఐలు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గుడిసేవాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడతూ.. గడిచిన 10 ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకిచ్చిన ఏఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. భగత్ సింగ్‌నగర్ కాలనీలో గుడిసెలు వేసుకున్న వారందరికి కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటి దశలోనే వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి పేదలకు రూ.5లకల ఆర్థిక సహయం చేయడం జరుగుతుండన్నారు. తెలంగాణ ఇచ్చిన పారీగా కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ మెనిఫెస్టోలో ఆరు గ్యారంటి పథకాలను అమలు చేస్తామన్నారు. పేదప్రజల సంక్షేమం కాంగ్రెస్ ద్వారానే సాధ్యమన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. 30 సంవత్సరాలుగా ప్రజాజీవితంలో ఉన్నానని, గెలిచిన ఓడిన ప్రజలమద్యలోనే ఉన్న పేదల సమస్యలే పెట్టుబడిగా ప్రజాసేవ చేస్తున్నానని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన మాట ప్రకారం మీహామీని నెరవేర్చుతానని అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సంక్షేమం కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందన్నారు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్య మంత్రి, డబుల్ బెడ్రూమ్, ఇంటికో ఉద్యోగం అని చెప్పి మాయమాటలు చెప్పి అధికారంలో కి వచ్చిందని అధికాంలోకి వచ్చాక వాటిని బుట్టదాఖాలు చేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సీపీఐ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీతో పొత్తులో భాగంగా కాంగ్రెస్, సిపిఐ పార్టీల బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు హస్తం గుర్తుకు ఓటు వేసి అధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సొత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు కొరిమి సుగుణ, క్యాతరాజ్ సతీష్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, వైఎస్ ఆర్ టిపి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య, క్యాతరాజ్ సాంబమూర్తి, ఇస్లావత్ దేవన్, పిప్పాల రాజేందర్,సిపిఐ నాయకులు నేరెళ్ల జోసఫ్, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీనివాన్,తదితరలు పాల్గోన్నారు.

కేసీఆర్ అవినీతి పాలనను అంతం చేయాలి

గణపురం : కేసీఆర్ అవినీతి పాలనలను అంతం చేయాలని టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండలంలోని ప్రజా దీవెన యాత్రలో భాగంగా గొల్లపల్లి, బసవరాజుపల్లి, పరుశురాం పల్లి, రవి నగర్, జంగుపల్లి. ధర్మరావుపేట, కొండంపల్లి మాధవ్ పల్లి, వెంకటేశ్వర పల్లి గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కేసీఆర్ కుటుంబ పాలనకు చమరగీతం పాడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం లో బోలెడు వనరులు ఉన్నాయని ఆ వనరులను మంత్రులు దోచుకు వెళ్లారన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిస్తే జన్కో సింగరేణి నుండి వచ్చే శేషి నిధులతో నియోజకవర్గాన్ని పారిశ్రామిక ప్రాంతంగా అభివద్ధి చేస్తానన్నారు. సింగరేణి జెన్కో నిధుల్లో నియోజకవర్గ అభివృద్ధి కోసం 40 శాతం నిధులు వస్తాయని ఆ నిధులను ముగ్గురు మంత్రులు ఎత్తుకెళ్లారన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే కమీషన్లకు కక్కుర్తి పడి ఆ నిధులను వారికి అందజేశారన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయానని అయినప్పటికీ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడాలన్నారు మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్ సర్పంచులు తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, ఆలూరి కుమారస్వామి, నాయకులు దూడపాక శంకర్, వడ్లకొండ నారాయణ, తిరుమల్‌రావు కాల్వ రామ్‌రెడ్డి, ముత్యాల రాజయ్య, జోడు ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.





బక్కారావు పద్మ దంపతులకు దుద్దిళ్ల పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఈనెల 21న మహా ముత్తారం మండలంలోని మీనాజీ పేట, కిష్టాపూర్ లో బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకుల పరస్పర దాడుల్లో తీవ్రంగా గాయపడిన మంథని ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ సర్పంచ్ బక్క రావు పద్మ దంపతులు వరంగల్ అజారా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి తెలుసుకొన్నారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
హనుమకొండ
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

కుల రాజకీయాలు మానుకోవాలి : జెడ్పీటీసీ



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కుల పరంగా రాజకీయాలు చేయడం బీఆర్ఎస్ నాయకులు మానుకోవాలని చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్క అనిల్ గౌడ్ లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ నియోజక వర్గంలో కొందరు బీఆర్ఎస్ నాయకులు మండలాల వారీగా కుల రాజకీయాలు చేస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. 9 ఏళ్లలో నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. బీసీ ఎస్సీ ఎస్టీ లను సామాజికంగా అనగ దొరికిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాచర్ల కుమారస్వామి, చెవుల శ్రీనివాస్, కూన బిక్షపతి, చాగంటి వెంకటేశ్వర్లు, పచ్చునూరి కరుణాకర్, శ్రీకాంత్ గౌడ్, మాచర్ల సదానందంగౌడ్, మార్పాటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి పురుషోత్తం

నవతెలంగాణ-శాయంపేట



ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని వివిధ పార్టీలకు చెందిన నాయకులు నిర్వహించే ప్రచారాలపై, వారు చేస్తున్న ఖర్చు లపై ప్రత్యేక దృష్టిసారించి వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని డీఆర్డీఓ, భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి పురుషోత్తం అధికారులకు సూచించారు. మండలంలోని కొప్పుల గ్రామంలో మోడల్ కోడ్ కండక్ట్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీం వాహనాల పనితీరును తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉండాలని అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కొప్పులలో మొదటి పోస్టల్ బ్యాలెట్

- వీడియో చిత్రీకరణ మధ్య వృద్ధురాలు ఓటుహక్కు వినియోగం

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని గ్రామాల్లో మంచంపై నిస్సహాయ స్థితిలో ఉండి లేవలేని వృద్ధులతో అధికారులు వారి ఇంటి వద్దనే పోలింగ్‌కేంద్రం తరహాలో పోస్టల్ బ్యాలెట్ ఓటును సేకరిస్తున్నారు. గురువారం మండలంలోని కొ ప్పులలో మొట్టమొదటి పోస్టల్ బ్యాలెట్ ఓటును తహశీల్దార్ సుభాషిని, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ప్రొసీడింగ్ ఆఫీసర్, ఏపిఓ ఓపిఓ, గోరి కొత్తపల్లి తహశీల్దార్, రేగొండ ఎంపీడీవో సమక్షంలో పోస్టల్ బ్యాటరీ ఓటును స్వీకరించారు. మండలంలో నిస్సహాయ స్థితిలో ఉన్న 16 మందిని వృద్ధులను గుర్తించగా, అందులో ఇద్దరు ఇటీవల మరణించారని ఎంపీడీవో తెలిపారు. వృద్ధుల మంచం వద్దనే పోలింగ్ కేంద్రం తరహాలో ఏర్పాట్లు చేసి పిఒ, ఏపిఒ, వీడియో గ్రాఫర్ సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

ఇప్పుడు అధికారుల సమక్షంలోనే సీక్రెట్ ఓటు వేసే పద్ధతిలో పోస్టల్ బ్యాలెట్ వేయిస్తున్నట్లు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విజయవంతానికి కృషి చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నయీమ్‌నగర్‌లోని చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓటింగ్ సరళిని గురించి సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి రెండు ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయగా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా సాగేవిధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను కలెక్టర్ పలకరించారు. వారితో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా ? అని అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను గురించి జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్‌హై, నోడల్ అధికారి సురేష్, తహశీల్దార్ బావు సింగ్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిడిసిలోని రెండు ఫెసిలిటేషన్ సెంటర్లలో మూడు రోజుల పాటు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

శుక్రవారం నుండి 28వ తేదీ వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేయవచ్చునని అధికారులు తెలిపారు.

జయశంకర్ స్మృతివనంలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-హన్మకొండ



హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతివనం ఎలా అభివృద్ధి చెందిందో అలాగే హనుమకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ హామీ ఇచ్చారు. ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ గురువారం వాక్అండ్‌టాక్ విత్ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్మృతి వనంలో వాకర్స్‌తో కలిసి వాకింగ్‌చేస్తూ వారి సమస్యలు తెలుసుకుని వారి ఓటును అభ్యర్థించారు. తదనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్కుల అభివృద్ధిలో వాకర్స్‌ది కీలక పాత్ర ఉందాని. బీఆర్ఎస్ ప్రభుత్వం వాకర్స్‌కోసం అహ్లాదకర మైన ప్రదేశాన్ని కేటాయించడంతో పాటు పచ్చని ప్రకతిని స్వచ్ఛమైన గాలిని అందించేందుకు హరితహారం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అదేవిధంగా నియోజక వర్గంలో అడుగడుగునా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతిగడపకు సంక్షేమ పథకాలు అందించామని తెలుపుతూ మళ్ళీ రానున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధిని మరింత రెట్టింపు ఉత్సాహంతో ముందుకు తీసుకెళ్లెందుకై కారుగుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు.

దివ్యాంగులకు భరోసా కల్పించిన ఏకైక ప్రభుత్వం : అరూరి

నవతెలంగాణ-ఐనవోలు



దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన బీఆర్ఎస్ పార్టీకి అందరూ అండగా ఉండి మూడోసారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రి చేయాలని వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఐనవోలు మండలం పున్నేల్ క్రాస్ రోడ్డులోని సత్యంగార్డెన్స్‌లో వర్ధన్నపేట నియోజకవర్గ స్థాయి దివ్యాంగపింఛన్ లబ్దిదారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి అరూరి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దివ్యాంగులు అనేక కష్టాలు పడ్డారని, తెలంగాణ ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ దివ్యాంగులకు అండగా నిలిచారన్నారు. కేసీఆర్ ముందుగా పింఛన్‌ను ఒకేసారి 200వందల నుండి రూ.2వేలకు పెంచారన్నారు. ఆ తర్వాత మళ్లీ రూ.3వేలకు పెంచి, మొన్న రూ.4016లు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నా రు. మళ్లీ అధికారంలోకి వస్తే పింఛన్‌ను రూ.6వేలకు పెంచుతామని తెలిపారు. అంతే కాకుండా దివ్యాంగులకు గృహలక్ష్మి, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీలు అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదన్నారు.

దేశ ప్రజలందరూ కేసీఆర్ వైపు, తెలంగాణ రాష్ట్రం వైపుచూస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధిచేసి, దేశానికి ఆదర్శంగా నిలిపిన బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతురుణ విమోచన సమితి చైర్మన్ నాగుర్ల వెంకన్న, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి, జన్ను రాజు, ఎండీ.మున్నా, పిన్నింటి రవీందర్‌రావు, అరూరి రంజిత్, మంతుర్తి రమేష్, కిషన్‌రావు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్లల్లో దాస్యం రేవతిభాస్కర్ ప్రచారం

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 59వ డివిజన్లోని ఎక్సైజ్ కాలనీలో గల వివిధ అపార్ట్‌మెంట్‌లలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కరపత్రం ఇస్తూ దాస్యం భాస్కర్ సతీమణి దాస్యం రేవతి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనహృదయనేత, నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడేటువంటి వ్యక్తి, కరోనా కష్టకాలంలోనూ, వరదల సమయంలోనూ నియోజకవర్గంలోని 46వేల కుటుంబాలకు రెండు నెలలు నిత్యావసర వస్తువులు పంచడమే కాకుండా, వారి వైద్య సేవల కోసం దాస్యం వినయ్‌భాస్కర్ ఆదుకున్నందున భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నీలం సుహాస్ తోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు,మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మునిగిపోతున్న నావ : చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-సంగెం

కాంగ్రెస్ పార్టీ నేడు మునిగిపోతున్న నావ వంటిదని దానిలో ఎవరు ఉండరని ప్రజలు బీఆర్ఎస్‌వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కాట్రపల్లికి చెందిన కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి, కాపులకనపర్తి సొసైటీ డైరెక్టర్ మందాడి లక్ష్మారెడ్డి వెంకటలక్ష్మి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కేశబోయిన యాదగిరి, చెక్క రాజేష్, దోపతి రాజు,యూత్ నాయకులు దండుగుల రాకేష్, శివరాత్రి రాజు తదితరులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో గురువారం చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలుగు సాగర్ రెడ్డి, ఎంపీటీసీ గాయపు ప్రచూర్ణ భాస్కర్ రెడ్డి, నాయకులు గాయపు రామచంద్రారెడ్డి, సొల్లేటి ప్రతాపరెడ్డి, కర్ర రాజిరెడ్డి, సౌరము సంపత్, మేకల దూడయ్య, వార్డు సభ్యులు కేశబోయిన రాజు, చొల్లేటి రాజు, చెవ్వ రమేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టచర్యలు

- కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్‌కుమార్



నవతెలంగాణ-వరంగల్

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ ప్రశాంతంగా జరుగుటకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్‌కుమార్ అన్నారు. గురువారం వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో గుర్తించబడిన సమస్యాత్మక పోలింగ్‌కేంద్రాలను పోలీస్ పరిశీలకులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు ఏర్పాట్లకు అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఇంతేసార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సికేఎం కళాశాల, ఎన్‌పిఆర్‌నగర్ పాఠశాల, ఎల్‌బి నగర్‌లోని అల్‌నూరు పాఠశాల, చార్‌బౌలిలోని ప్రభుత్వ పాఠశాలలోగల పోలింగ్ కేంద్రాలను పోలీస్ ఆబ్జర్వర్ పరిశీలించారు. పోలీస్‌పరిశీలకులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గుర్తించిన 57 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అదనపు బలగాల మోహరింపుతో పాటు లైవ్ వెబ్ కాస్టింగ్, సూక్ష్మ పరిశీలకులు ఉండాలని, పోలింగ్ సజావుగా జరగాలని అన్నారు. ఈ కార్య క్రమం లో అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ బోనా లకిషన్,సర్కిల్ ఎస్ ఐ సురేష్ గౌడ్ తో పాటు పోలీస్ పరిశీలకుల లైజన్ ఆఫీసర్ నిస్సార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొండి

- కేంద్ర ఎన్నికల పరిశీలకుల షణ్ముగరాజన్



నవతెలంగాణ-వరంగల్

స్వేచ్ఛాగా ఓటు హక్కును వినియోగించు కొవాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు షణ్ముగరాజన్ అన్నారు.వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని కొత్తవాడ మార్కండేయ వీధి ప్రాంతంలో జరుగుతున్న హోంవోటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గ నిర్దేశనాలను పాటిస్తూ హెూమ్ వోటింగ్ ప్రక్రియ జరగాలని అన్నారు. 80 ఏళ్ల పైబడిన వద్దులు, పీ డబ్ల్యు డీ ఓటర్లు 12-డీ ప్రకారం ఎలక్షన్ కమిషన్ ఇంటి వద్దనుండే ఓటు వేసే అవకాశం కల్పించిందని, ముందస్తు గా దరఖాస్తు చేసుకున్న వారికి ఓటువేసే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని, సిబ్బంది తగు ఏర్పాట్లు చేస్తారన్నారు. హోంఓటింగ్ ప్రక్రియ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మైక్రో అబ్జర్వర్ పోలింగ్ ఆఫీసర్,అసిస్టెంట్ పోలింగ్‌ఆఫీసర్ పోలీస్ కానిస్టేబుల్ సమక్షంలో లైవ్ విజయోగ్రఫీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్, మైక్రో అబ్జర్వర్ కష్ణ, పోలింగ్ ఆఫీసర్, శ్యామ్మోహన్ అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ శివరాజ్ పోలీస్ కానిస్టేబుల్ స్వరూప రాణి, వీడియో గ్రాఫర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

యువకుల చేరికతో బీఆర్ఎస్‌లో జోరు



నవతెలంగాణ-గీసుకొండ

వరంగల్ మహానగర పరిధిలోని 17 డివిజన్ గ్రామానికి చెందిన ఆదర్శ యూత్ అసోసియేషన్ సభ్యులు 100 మంది పైగా చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు, చేరిన వారిలో కళాధర్, దయాకర్, సునీల్, శ్రీకాంత్, తరుణ్, రమేష్, శ్రీకాంత్, రమేష్, ప్రమోద్, రుషి శివా, రాజేందర్, కిషోర్ వినయ్, అనిల్, ఉదయ్, క్రాంతి కుమార్, ప్రశాంత్ కుమార్, శాంతి వర్ధన్, కమలాకర్, వేణు, కుమారస్వామి, శ్రీనివాస్, సర్దార్, నిఖిల్, అఖిల్, విజయ్, సురేష్, కార్తీక్, రాజు తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ బిజెపి చేస్తున్న సత్యప్రచారాలను యువత ముందుండి తమదైన శైలిలోతిప్పి కొట్టాలని అన్నారు, టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధిని చూసి యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది విధిగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పీ.ప్రావీణ్య





నవతెలంగాణ-వరంగల్

సిబ్బంది విధిగా ఓటుహక్కును వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య అన్నారు. ఎల్‌బీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాన్ని వరంగల్ జిల్లా ఎన్నికలఅధికారి, కలెక్టర్ ప్రావీణ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ వరంగ ల్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాలైన వరంగల్ తూర్పు, వర్ధన్నపేటల్లో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు పీఓలు, ఏపీవోలు, ఓపివోలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవడానికి వీలుగా ఆయా నియోజక వర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్‌రషీద్, డిప్యూటీ డిప్యూటీ కమిషనర్ కృష్ణరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇక్బాల్ పాల్గొన్నారు.

ఈవీఎం కమీషనింగ్ ప్రకియ పరిశీలన

నవంబర్ 30న అసెంబ్లి ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా గురువారం వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లోని ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాల ఈవీఎం, వీవీ పాట్, సీయూల కమీషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పీ.ప్రావీణ్య పరిశీలించారు.

ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గానికి చెందిన 278 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజ ర్వుతో కలుపుకొని) 334 బ్యాలెట్ యూనిట్‌లు, కంట్రో ల్ యూనిట్‌లు, వీవీపాట్‌లను 25 టెబుల్స్ ద్వారా కమీషనింగ్, అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజక వర్గానికి చెందిన 230 పోలింగ్ కేంద్రాలకు సంబం ధించి (20 శాతం రిజర్వుతో కలుపుకొని) 276 బ్యాలెట్ యూనిట్ లు, కంట్రోల్ యూ నిట్ లు, వీవీ పాట్ లను 21 టెబుల్స్ ద్వారా కమీ షనింగ్ నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, వరంగల్ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు అశ్వినీ తానాజీ వాఖడే, షేక్ రిజ్వాన్ బాషా, ఎఆర్ఓ నాగేశ్వర్‌రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చూపించాను..మరోసారి ఓటేయండి సంపూర్ణం చేస్తా

- బీఆర్ఎస్ నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

అభివృద్ధి అంటే చేసి చూపించాను..మరో సారి గెలిపిస్తే పట్టణాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్దుతాని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 9,10,11,12,20,21,22, 23,24 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా వార్డులకు చెందిన జనం పెద్దికి ఘన స్వాగతం పలికి ఆదరించారు. మహిళల కోలాటాలు, బతుకమ్మల ఆటా పాటల నడుమ వీధిలో ఇంటింటా పెద్ది ఓటును అభ్యర్థించారు. వార్డుకూడలిలో జనం ఉద్దేశించి పెద్ది మాట్లాడుతూ గడిచిన ఐదేండ్ల పదవీ కాలంలో కరోనా వంటి సంక్లిష్టమైన పరిస్థితితులు ఎదురైనతాను ప్రజల వెంటే ఉంటూ భరోసాగా నిలిచానన్నారు. నిత్యం అందుబాట్లో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ సేవందించానన్నారు. ఐదేండ్ల కోసారి వచ్చే కాంగ్రేస్ అభ్యర్థి తిరిగి వస్తున్నాడన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే కన్పించే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కోట్లాది నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పట్టణంలో మౌళిక సౌకర్యాలను కల్పించడం లో ప్రణాళిక బద్దంగా పనులు కొన సాగుతున్నాయని తెలిపారు. ప్రతి చివరి ఇంటికి ఇంటింటామంచినీరు అందించాలనే సంకల్పం త్వరలోనే నెరవేరబోతుందని పనులు పూర్తయ్యాయని గుర్తుచేశారు. ఎక్కడ లేనివిధంగా తక్కువ ధరకు పైప్‌లైన్ ద్వారా ఇంటింటా గ్యాస్ సరఫరా అందించానని ఈ అవకాశాన్ని అనేక మంది వినియోగించుకుంటున్నారని తెలిపారు. కమ్యూనిటీ హాళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మహిళ సంఘాలకు ప్రత్యేకంగా మంజూరు చేయించానని తెలిపారు. మహిళలకు ఉపాధిఅవకాశాలు కల్పించడానికి శిక్షణను ఇచ్చి కుట్టు మిషన్‌లు అందజేశామన్నారు. కుటిర పరిశ్రమలను నెలకొల్పేందుకు బ్యాంకు రుణాలు ఇప్పించి చేయుతనిచ్చామన్నారు.

సాధారణ పట్టణాన్ని జిల్లా కేంద్రం స్థాయిలో తీర్చిద్దామని ఇందుకు జిల్లా ఆసుపత్రి, మెడికల్ కాలేజ్, పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుప్రక్రియే ఇందుకు నిదర్శమన్నారు. అధునాతన వెజ్ నిర్మాణం చేపట్టామని, నాన్ వెజ్ మార్కెట్‌ల నిర్మాణం పురోగతిలో ఉందన్నారు. రూ.6కోట్లతో పాకాల ఆడిటోరియం నిర్మించామని ఇందులో కారుచౌక ధరతో ఫంక్షన్‌లను నిర్వహించుకొనే సదుపాయం నెరవేరబోతుందని తెలిపారు. రోడ్డులేని వీధుల్లో సీసీరోడ్లను వేస్తామన్నారు. గురుకుల పాఠశాలలను నెలకొల్పామని, ప్రత్యేకించి మైనార్టీ గురుకులం తీసుకొచ్చి పేదవిద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించామన్నారు. త్వరలో డిగ్రీ స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. మిగిలపోయిన పనులన్నీ పూర్తిచేయాలంటే తనకు మరోసారి ఓటేసి గెలిపిస్తేనే సాధ్యమైతాయన్నారు. పట్టణాన్ని అన్నిరంగాల్లో సంపూర్ణంగా తీర్చిద్ది ఆదర్శవంతంగా మీముందు ఆవిష్కరిస్తానని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లా మనోహర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గుంటి కిషన్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, దార్ల రమాదేవి, రాయిడి దుష్యంత్ రెడ్డి, కౌన్సిలర్‌లు రాయిడి కీర్తిరెడ్డి, నాగిశెట్టి పద్మప్రసాద్, ఎండీ పాషా తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : జీఎం నర్సింహమూర్తి



నవతెలంగాణ-వర్ధన్నపేట

యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా పరిశ్రమల జీఎం నరసింహమూర్తి అన్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఓటు హక్కు చైతన్యంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా పరిశ్రమల జీఎం నరసింహమూర్తి జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు స్వీప్ కార్యక్రమాలు విస్తతంగా నిర్వహించి ఓటర్లలో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం వంటిదని, సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి, రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఓటు దోహద పడుతుందని, 18ఏళ్లు నిండిన యువత ఓటు హక్కును వినియోగించుకోవడాన్ని బాధ్యతగా భావించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

అంతకు ముందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్య ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కు చెందిన లెక్చరర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

c
m
y
k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

నేటి సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-జనగామ

నేడు(శుక్రవారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు సీపీఎం బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆపార్టీ పట్టణ కార్యదర్శి జోకు ప్రకాష్ పిలుపునిచ్చారు. మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ జనగామ పట్టణంలో వివిధ ప్రాం తాలలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జోగు ప్రకాష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు(శుక్రవారం) జనగామ పట్టణంలో సీపీఎం ఎన్నికల భారీ బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఈ మహాసభ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ పక్కన సీతాఫల్ మార్కెట్ గ్రౌండ్‌లో శుక్ర వారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు ఉద యం 11 గంటలకు స్థానిక ప్రిస్టియన్ గ్రౌండ్ నుంచి ఆర్టీసీ చౌరస్తా నెహ్రూ పా ర్క్‌మీదుగా సభాస్థలం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈసభకు మాజీ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర కమిటీ పొలిటి బ్యూరో సభ్య రాలు సుభాషిణి ఆలీ, రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. సీపీఎం పార్టీ సభ్యులు, శ్రేణులు, మేధావి వర్గం కవులు, కళాకారులు, విద్యార్థులు, మహి ళలు, ప్రజలు, ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొని ఈసభను విజయ వంతంచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పాము కృష్ణమూర్తి పట్టణ కమిటీ సభ్యులు కళ్యా ణం లింగం, బాల్నె వెంకట మల్లయ్య పందిళ్ళ కళ్యాణి, దూసరి నాగ రాజు, బూడిది లో వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్ అంజమ్మ , గాడి శివ లింగాల సుగుణ ఎండి గౌసియా నాజియా, సాయి ప్రకాష్, రాజు, లక్ష్మి సునీత, పొన్నాల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కేయూ విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రంలోని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి నివాసంలో గురువారం మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమ కారులు, కేయూ విద్యార్థి సంఘాల నాయకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మలిదశ తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు, కేయూ విద్యార్థి సంఘాల నాయకులు ఇడంపాక విజయ్ కన్నా (కేయూ జేఏసీ వ్యవస్థాపక సభ్యులు), పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడ రంజిత్ కుమార్ (తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకులు, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), గుగులోత్ రాజు నాయక్ (తెలంగాణ మలిదశ విద్యార్థి ఉద్యమ నాయకులు, గిరిజన శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్), కొండపాక రాకేష్(జేఏసీ కో-కన్వీనర్,టీజీవిపి రాష్ట్ర నాయకులు), ప్రశాంత్(కేయూ జేఏసీ నాయకులు) లకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా అభ్యర్థి పల్లా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన కాకతీయ యూని వర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు గత 15 ఏళ్లుగా విద్యార్థుల పక్షాన పోరాడి ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల జీవితాల్లో మౌలిక మార్పులను తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ఈఎన్నికల్లో తెలంగాణ లో బిఆర్ఎస్ గెలిపించడం అంటే ప్రజల ఆశలను, ఆకాంక్షలను గెలిపించడమేనన్నారు. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధిని ఇంకా బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటించాలి: రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియ మావళిని తప్పకుండా పాటించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల అధికారి జనగామ జిల్లా అతనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రచార రథాలను తిప్పడంలో రాజకీయ పార్టీలు సమయ పాలన పాటించాలని, సభలు, సమా వేశాలు ఎన్నికల నియమావళికి లోబడి నిర్వహించాలని లేని యెడల ఎన్నికల ప్రవర్తనా నియమావళి కింద కేసులు నమోదుచేస్తామని అన్నారు.పాలకుర్తి నియోజ కవర్గంలోని 294 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ సాంకేతిక ప్రక్రియను వేగవంతం చేశామని తెలిపారు.36 మంది సెక్టార్ అదికారుల పర్యావరణ లో ఈవిఎంల సాంకేతిక ప్రక్రియ కొనసా గుతుందని పోటీలో ఉన్న అభ్యర్థుల బ్యాలెట్ పేపర్ పొందుపరిచే ప్రక్రియ పూర్త యినదని తెలిపారు.పోటీలో ఉన్న అభ్యర్థుల సమక్ష నిర్వహించామని అభ్యం తరాలు లేవని తెలిపారు. ఈనెల 24, 25 తేదీలలో ఓపిఓ లో శిక్షణ కార్యక్రమం ఉంటుదని 29వ తేదీ రాత్రి వరకు ఎన్నికల సామాగ్రి, ఈవిఎం లను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామనితెలిపారు. 30 వ తేదీ ఉదయం 5:30 గంటల కు పోలింగ్ కేంద్రాలలో మాక్ పోలింగ్ నిర్వహించి 7 గంటల నుండి పోలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఓటింగ్ ముగిసిన తర్వాత ఈవి ఎంలను పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ఇంటర్మీడియట్ స్ట్రాంగ్ రూములలో భద్రపరిచి ఒకటవ తేదీన జన గామ జిల్లా కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.ఎన్నికల సిబ్బం దికి పోస్టల్ బ్యాలెట్ కొనసాగుతోందని తెలిపారు. వృద్ధులకు, వికలాంగులకు ఇంటి దగ్గరనే ఓటువేసే సదుపాయం కల్పించామని వారు ఈఅవకాశాన్ని వినియోగి ంచుకోవాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వికలా ంగులు, వృద్ధులు ఇంటి దగ్గర కు వచ్చిన పోలింగ్ సిబ్బంది వద్దనే ఓటు హక్కు వినియోగి ంచుకోవాలని లేని యెడల ఓటు రద్దవుతుందని, వారు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసే అవకాశం కోల్పోతారని తెలిపారు. ఈసమావేశంలో మండల తహశీల్దార్ తీరందాస్ వెంకటేశం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షపాతి: మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-దేవరుప్పుల

వ్యవసాయం దండగ అని రైతులను ఏ ప్రభు త్వాలు పట్టించుకోక వ్యవసాయానికి సరైన గంటల కరెంటు ఇవ్వకపోగా ఇప్పుడు మీటర్లు పెట్టాలని చూస్తున్నారని వాటన్నింటిని తిప్పి కోట్టి దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో రామరాజుపల్లి, నీర్మాల, సింగరాజుపల్లి, చౌడురు, మాధపురం, ధర్మగడ్డతండా, ధరావత్ తండా, సీతారా ంపురం తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆశేష ప్రజానీకం మధ్య అంగరంగ వైభవంగా ప్రచారం కొనసాగింది. ప్రజలతో మమేకమై, డప్పు వాయిద్యాలు, మహిళల కోలాటాలు, బతుకమ్మలతో మంత్రి దయాకర్‌రావుకు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా గ్రామాల్లో డ వాడలా తిరుగుతూ కనిపించిన వృద్ధులను, పిల్లలను, మహిళలను పల కరిస్తూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనం తరం మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ ఆరుసార్లు ఏ అవినీతి మచ్చ లేకుండా గెలిచిన నాయకుడినని, మీరు ఇచ్చిన ఆశీర్వాదంతో మంత్రి పదవీని కూడా నిర్వర్తించానని,మీ నియోజకవర్గ అభ్యర్థికి మంత్రి పదవి అంటే అది మీకు ఇచ్చిన గౌరవమేనని, అలాం టిది మళ్ళీ నన్ను గెలిపించి, భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు .పాలకుర్తి నియోజక వర్గానికి గత ఐదేళ్లలో రూ.730 కోట్లకు పైగా ఖర్చుపెట్టి తాగు, సాగునీరు, మన చారిత్రాత్మక దేవాలయాల అభివృద్ధి,దళిత బంధు, రైతుబంధు, ఆసరా పింఛన్లు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ లాంటి అభివద్ధి పనులు జరిగాయన్నారు. 40 ఏళ్ల నా రాజకీయ జీవితాన్ని ప్రజలకే అంకితమై ఉన్నానని, నా కుటుంబ సభ్యుల కంటే మీ మధ్యనే ఎక్కువ కాలం గడిపానని, తన మనమల్లు, మనుమరాలు ఇప్పటికీ వాళ్ళతో సరదాగా గడిపే సమయమే ఇవ్వలేదన్నారు. నియోజ కవర్గంలోని ప్రతి మండల గ్రామాల్లోని ప్రజలు తనను మంత్రి, ఎమ్మెల్యేగా కంటే దయన్నగానే తనను ఆప్యా యంగా పిలుచుకుంటారని, అలాంటి చనువు మరె వరికి దక్కదన్నారు. కాగా ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని వలస పక్షుల లాంటివారని, నియోజకవర్గ ప్రజలకు ఎవరికీ తెలియదన్నారు. ఆమె గురించి వాళ్ళ నాన్న, వాళ్ళ అత్తమామలు ఎలాంటి వారో మనకు ఎవరికీ తెలియదని, మధ్యలో బ్రోకర్ లాంటి వారిని పెట్టి అబద్ధపు మాటలు ప్రచార చేయి స్తున్నారని, అదే మీరైతే నన్ను స్వయంగా నాలభై ఏళ్ల నుంచి చూస్తున్నారని, ఓటు మన భవిష్యత్తు నిర్ణయి స్తుందని, కాబట్టి ఎవరికి ఓటు వేయాలో మీరే తేల్చు కోవాలని ఆయన హాజరైన ప్రజలతో అన్నారు. ఈకార్య క్రమంలో జెడ్పీటీసీ పల్లా భార్గవి సుందర్‌రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, నాయకులు వీరారెడ్డి దామోదర్ రెడ్డి,విక్రమ్ రెడ్డి, వంగ అర్జున్, స్థానిక మండల, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నన్ను గెలిపించండి..ప్రజా సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడుతా..

ఎన్నికల ప్రచారంలో సీపీఎం అభ్యర్థి మోకు కనకా రెడ్డి

నవతెలంగాణ-జనగామ

నన్ను గెలిపించండి... పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో కొట్లాడు తానని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి కోరారు. జనగామ నియోజకవర్గ సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కామ్రేడ్ మోకు కనకా రెడ్డి జనగామ పట్టణంలోని నాగులకుంట, శివాలయం వీధి, బీరప్పగడ్డ లో మోకు కనకా రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ కార్యకర్తల తో కలిసి వాడవాడల్లో ఇంటింటి ప్రచారం చేశారు. సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి గ్రేయిన్ మార్కెట్ హమాలీ కార్మికులను, బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ ను కలిసి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఈసం దర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డిలు మాట్లా డుతూ శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోటు గత శాసనసభా కాలంలో స్పష్టంగా కనిపించిందన్నారు.



ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు చర్చించవల్సిన వేదిక శాసన సభలో అధికార పార్టీకి అవేమి పట్ట లేదన్నారు.. ప్రజాప్రయోజనాలను కాపాడే వేదికగా ప్రజలకు భరోసానివ్వాల్సిన వేదిక అసెంబ్లీ అన్నారు. కానీ గత ఐదు సంవత్సరాల కాలంలో శాసనసభా వేదిక మీద ప్రజాసమస్యల చర్చ నామ మాత్రమే అన్నారు. అధికార, ప్రతిపక్ష శాసన సభ్యుల పరస్పరం నిందారోపణలు, తిట్లకూ వేదిక అయ్యిందన్నారు. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే బడ్జెట్‌తో సహా, శాసనసభ సమావేశాలే నామమాత్రమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ విధానాల గురించి బాధ్యతాయుత చర్చలు లేవన్నారు. కమ్యూనిస్టు శాసనసభ్యులు మాత్రమే శాసనసభలో ప్రజల సమస్యలు, ప్రజా ప్రయోజనాల కోసం గొంతెత్తగలరన్నారు. ఇతర పార్టీలు టిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ స్వార్థ రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలే తప్ప ప్రజల ప్రయోజనాలు పట్టవు అని తెలిపారు. ప్రజా సమస్యల చర్చావేదికగా శాసనసభ పని చేయడమంటే ప్రజాస్వామ్యం వర్ధిల్లడమే అన్నారు. ప్రజాస్వామ్యం బతకాలంటే కమ్యూనిస్టులు అసెంబ్లీ లో బలంగా ఉండాలని అన్నారు. ఈ కీలక సమయంలో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపించావల్సిందిగా కోరారు. నన్ను గెలిపిస్తే న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈప్రచార కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, బోడ నరేందర్, చక్ర పాణి, పి.ఉపేందర్, అజారుద్దీన్, అభ్యర్థి సతీమణి మోకు భవాని, నాయకులు మంగ బీరయ్య, ధర్మ బిక్షం, దుసరి నాగరాజు, పల్లెర్ల లలిత పందిళ్ళ కళ్యాణి కనక చారి, తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దాం: బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

నవతెలంగాణ-రఘునాథపల్లి

ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి స్టేషన్ ఘన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఎగిరే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మళ్లీ పీఠం ఎక్కే విధంగా కృషి చేద్దామని బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కోరారు. గురువారం మండ లంలోని అశ్వరావుపల్లి, ఖిలాషాపురం, వెల్ది గ్రామా లలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కడియం శ్రీహరికి అపూర్వ స్పందన లభించింది. దీనితో కడియం శ్రీహరి అశ్వరావు పల్లి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రతి నెల ఒకసారి గ్రామానికి వస్తానని ఆయన హామీ ఇచ్చారు. త్వరలో నిర్మించనున్న దుర్గామాత నిరా ్మణానికి సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలకు తెలిపారు. నా జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం అని నాకు ప్రజాసేవే తప్ప ఏపని లేదని ఆయన ప్రజలకు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాలు గా చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు ఈసారి ఖచ్చితంగా భారీ మెజార్టీతో తనను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఒక్కసారి అవకాశం ఇవ్వండి నేను ఏమిటో చూపిస్తానన్నారు ఈకార్య క్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వారాల రమేష్‌యాదవ్, అశోక్, డాక్టర్ బోల్లపల్లి కృష్ణ, జెడ్పీటీసీ అజయ్ మణికంఠ బొల్లం, మాజీ జెడ్పిటిసి సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ కుమార్ గౌడ్, నామల బుచ్చయ్య గౌడ్, పోకల శివకుమార్ గుప్తా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెల్లింపు వార్తలను నిత్యం గమనిస్తుండాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు, వ్యయ పట్టి కలు, బ్యాంకింగ్ రోజువారి లావాదేవీలు, అనుమానిత చెల్లింపు వార్తల పట్ల అప్రమత్తంగా ఉంటూ గమనించాలని ఐఆర్ఎస్ అధికారి, రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక వ్యయ పరిశీలకులు బీఆర్ బాలకృష్ణ ఆదేశించారు. గురువారం జిల్లా ఎన్నికల వ్యయ పరిశీ లకులు తులేశ్వర్ ప్రసాద్, గన్నత్ జూ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య, డిసిపి సీతారాములతో కలిసి జిల్లా ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్‌రూమ్, వీడియో సర్వే లైన్స్ సిస్టం, సి-విజిల్, సువిధ మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్‌లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరము ప్రధాన సమావేశ మం దిరంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలన వివరాలు, నోడల్ ఆఫీసర్స్ తీసుకుంటున్న చర్యలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం రోజువారి వివరాలు వ్యయ పట్టికలు, సీజింగ్ చేసిన వివరాలు, ఎక్సైజ్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, ఆదా యపన్ను శాఖ, బ్యాంకింగ్ రోజువారి లావాదేవీలు, అనుమానిత చెల్లింపులు వార్తలు, సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్‌బు యూట్యూబ్, ఇంస్టాగ్రామ్‌లను నిత్యం గమనిస్తూ నివే దిక సమర్పించాలని ఆదేశించారు. ఈసమీక్షసమావేశంలో ఉపఎన్నికల అధికారి సుహాసిని, ఎలక్షన్ నోడల్‌ఆఫీసర్స్, ఏసీపీలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శంకర్ నాయక్ తోనే మహబూబాబాద్ అభివృద్ధి సాధ్యం..

బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మహబూబాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే శంకర్ నాయక్‌తోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భీముడునాయక్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కాసం వెంకటేశ్వర్‌రెడ్డిలు అన్నారు. వైఎస్ఆర్‌టిపి పార్టీ యూత్ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రామునాయక్ తో పాటు మరో 20 మంది గురువారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై ఈపార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు

ఈకార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు మంద అశోక్, నాయకులు సురేష్, రమేష్, సక్రం, సురేందర్, రవి, మండల మీడియా ఇన్‌చార్జి, ఎడ్ల మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



అందరి చూపు రెబల్ అభ్యర్థి వైపే..

స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నునావత్ రమేష్

నవతెలంగాణ-గూడూరు


గూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ఎన్నో కష్ట నష్టాలను భరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించి భంగపడ్డా గతంలో గూడూరు మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ, మాజీ బ్లాక్ అధ్యక్షులు, ప్రస్తుత గూడూరు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునవత్ రమేష్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగారు మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజల అందరి చూపు స్వతంత్ర అభ్యర్థి నునవత్ రమేష్ వైపే కేంద్రీకరించారు అధికారం లేకున్నా తొమ్మిది సంవత్సరాలు కాంగ్రెస్‌లో ఉంటూ సేవలందించిన రమేష్ అన్యోన్య రాజకీయ పరిణామాల మధ్య నేడు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉండడం నియోజకవర్గంలో చర్చగా మారింది. కాంగ్రెస్ పార్టీలో నుండి 2000 ఒకటి నుండి 2006 వరకు పొనుగోడు గ్రామ సర్పంచిగా, గూడూరు ఎంపీపీగా 2006 నుండి 2011 వరకు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా 2006 నుండి 2008 వరకు, 2014 నుండి 20023 వరకు , ప్రస్తుతం గూడూరు గ్రామ సర్పంచిగా కొనసాగుతూ, ఈ సంవత్సరంలో కోడూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులయ్యారు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ గతంలో కూడా మహబూబాబాద్ ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రమేష్ కు టికెట్ రాలేదు ప్రస్తుత ఎన్నికల్లో టిపిసిసికి కాంగ్రెస్ పార్టీ తరపున టికెట్ ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం డాక్టర్ మురళి నాయక్ టికెట్ కేటాయిస్తూ కేటాయించింది టికెట్ రాకపోవడంతో మనస్తత్వంతో రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు దీంతో కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్ రమేష్ వద్దకు వచ్చి నామినేషన్ ఉపసంహ రించుకోవాలని కోరినప్పటికీ తిరస్కరించారు మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్, ఏఐసీసీ, టీపీసీసీ , జిల్లా కాంగ్రెస్ నాయకులతో ప్రయత్నాలు చేసిన బుధవారం ఉపసంహరణకు చివరి వరకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి ఆత్మగౌరవం కాపాడుకోవడం కోసం ప్రజా సంక్షేమం న్యాయం కోసం స్వతంత్ర అభ్యర్థిగా రమేష్ బరిలో ఉంటున్నట్లు పేర్కొన్నారు ఎన్నికల గుర్తు ఉంగరంగా ఎన్నికల అధికారులు కేటాయించారు ప్రచారానికి వాహనాలు సిద్ధం చేసే ప్రచారాన్ని ముమ్మరం చేశారు మహబూ బాబాద్ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి ఎంత ప్రభావం చూప బోతున్నాడు..? ఏపార్టీ ఓట్లు ఎక్కువగా చీలుతాయి? ఏ అభ్యర్థికి నష్టం జరగనుంది? కాంగ్రెస్ పార్టీకి తలనొప్పిగా మారనుందా? కాంగ్రెస్ పార్టీ ఓట్లు చీల్చునున్నాడా? అన్నదే సందేహంగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న రమేష్ కు ఎన్ని ఓట్లు పడతాయో వేచి చూడవలసిన పరిస్థితి? దీంతో అందరి చూపు రమేష్ వైపే నెల కొంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్న రమేష్ పై పార్టీ క్రమశిక్షణ చర్యలు కింద ఆరు సంవత్సరాలు పార్టీ నుండి బహిష్కరించింది

ముమ్మరంగా ప్రచారం..

కాంగ్రెస్ పార్టీలో అన్యాయం జరుగుతుందని, న్యాయం కోసమే ఆత్మ గౌరవం కాపాడుట కొరకే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు ఉంగరం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి నునవత్ రమేష్ అన్నారు. ప్రచారంలో భాగంగా గురువారం గూడూరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పలు వాహనాలు ఏర్పాటు చేసి నిజకవర్గ వ్యాప్తంగా విస్తృత పర్యటన, ప్రచార జోరు సాగిస్తున్నారు నియోజకవర్గం లోని మహబూబాబాద్, నెల్లికుదురు కేసముద్రం గూడూరు మండలాలలో విస్తృతంగా ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.

కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీటీసీ

నవతెలంగాణ-గార్ల



మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ గుండెబోయిన నాగమణి గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు, ప్రజాప్రతినిధులకు సముచిత స్థానం కల్పించకపోవడం లేదని నాగమణి వాపోయారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హరిప్రియ గెలుపునకు కృషి చేస్తానని చెప్పారు. నాగమణి వెంట ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బూడిగ మురళీ తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి.. మరింత అభివృద్ధి చేస్తా: బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియ



నవతెలంగాణ-గార్ల

తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి మండలాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశానని నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థిగా మరలా గెలిపిస్తే మండలాన్ని మరింతగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియ గురువారం ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం పట్టణ పురవీధులలో నిర్వహించిన రోడ్ షోలో బానోత్ హరిప్రియ మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యేల కంటే తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో మండలంలోని ప్రతి మారుమూల గ్రామాలతో పాటు మండల కేంద్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేశానన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల మోసపూరిత హామీలను నమ్మి ప్రజలు మోస పోవద్దని దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టాలని కోరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియాకు ప్రజలు పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మన్‌నాయక్, ఎంపీటీసీ శీలం శెట్టి రమేష్, సర్పంచ్ రత్నావత్ శంకర్, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు పానుగంటి రాధాకృష్ణ, హరిలాల్, నరసింహ, వి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

లీకేజీల ప్రభుత్వం బీఆర్ఎస్‌ను గద్దె దింపాలి.. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటేసి నట్లే..

ఎన్నికల ప్రచారం లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



లీకేజీల ప్రభుత్వం బీఆర్ఎస్ ను గద్దె దింపాలని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లేనని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. సీపీఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్ గెలుపు కోరుతూ గురువారం ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి మహబూబాబాద్‌కు సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇంటర్ పేపర్ లీకేజీ, మేడిగడ్డ లీకేజీ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అవినీతి, పదో తరగతి పరీక్షా పత్రాల లీకేజీల ప్రభుత్వం బీఆర్ఎస్‌ను ఈఎన్నికల్లో గద్దె దింపాలన్నారు. కేసీఆర్‌కు ఇక ఫామ్‌హౌస్‌లో విశ్రాంతి తప్పదన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. కేసీఆర్, కేటీఆర్‌లకు ఓటమి బయం పట్టుకొని, మేక పోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు ఒక్కటేనన్నారు. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి ఓటేసి నట్లేనన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటీ దాడులు బీఆర్ఎస్ ఓటమి భయం తో చేపిస్తున్నాయన్నారు. బీజేపీ లో ఉన్నప్పుడు వివేక్ పై దాడులు లేవని కాంగ్రెస్ లోకి వస్తే దాడులు చెపించడం అంటే బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలకు అర్థమయిందన్నారు. కాంగ్రెస్, సీపీఐ కూటమికి 85 సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఈ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. దేశం మొత్తం లో అవినీతి ఎక్కువగా చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌కు వచ్చిన చాడా వెంకటరెడ్డిని సీపీఐ, కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ భూక్యా ఉమామురళినాయక్, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి, వెంకటరెడ్డి, పోతు రాజు, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండు రంగ చారీ, వరిపెల్లి వెంకన్న, నర్రా శ్రావణ్ వెలుగు శ్రావణ్, బానోత్ లింగ్యానాయక్, చిరంజీవి, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగించుకోవడం మనందరి కర్తవ్యం: ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటుహక్కు వినియోగించుకోవడం మన అందరి కర్తవ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాల ద్వారా చేపట్టిన వాక్ తాన్ కార్యక్రమాన్ని మూడు కోట్ల వద్ద జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ కూరగాయల మార్కెట్లో విక్రయదారులతో మాట్లాడారు ఓటు హక్కు పై అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు ఓటు వేయటం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తు చేశారు అందరూ ఓటు వేయాలని ఓటింగ్ శాతం పెంచాలని కోరారు. భారీగా చేపట్టిన ఈ ర్యాలీ మూడు కోట్ల నుండి కోర్టు, మార్కెట్, మీదుగా నెహ్రూ సెంటర్ వద్దకు కొనసాగింది. వాకర్స్ అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు సహకార శాఖ అధికారి ఖుర్షీద్, యువజన క్రీడా శాఖ అధికారి అనిల్ కుమార్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

సీ-విజిల్ యాప్ ద్వారానే ఫిర్యాదులు అందాలి

తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను సీవిజిల్ యాప్ ద్వారా అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు. ఎఫ్ఎస్‌టీ ద్వారా కూడా ఫిర్యాదులు అందించవచ్చని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన 1950కు కాల్ చేసి చెప్పవచ్చున్నారు. ఇప్పటివరకు సి విజిల్ యాప్ ద్వారా 83 ఫిర్యాదులు అందాయన్నారు



వాటిల్లో 63 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగతా 18 పిర్యాదులకు సరిఅయిన కారణం లేనందున వాటిని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. సీవిజిల్ యాప్ ద్వారానే కాక ప్రత్యామ్నాయ పద్దతి ద్వారా అందిన పిర్యాదులను కూడా పరిగణనలోనికి తీసుకొని, వాటిని ఎఫ్ఎస్‌టీ ద్వారా తనిఖీ చేయించామన్నారు. వాటిలో ఇప్పటి వరకు 71 ఫిర్యాదులు రాగా, 23ఫిర్యాదులకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు.

ఎన్నికల్లో పట్టుకున్న ప్రతిదానికి ఆధారాలు చూపాలి: ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికలలో అక్రమంగా తరలిస్తున్న వాటిని పట్టుకున్న ప్రతి ఒక్కదానికి తగిన ఆధారాలు చూపాలని ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్ మిశ్రా ఆదేశించారు. గురువారం జిల్లాలో పర్యటించిన స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ఎన్నికల నిర్వ హణ తీరుపై అబ్జర్వర్లతోనూ ఎన్నికల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, ఎన్నికల వ్యయ ఖర్చుల పరిశీలకులు బాబురాయ, ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఆకాష్ తోమర్ ల సమ క్షంలో ప్రత్యేక పోలీస్ పరిశీలకులు రిటైర్డ్ దీపక్ మిశ్రా కు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్‌జిపాటిల్‌తో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు. జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా మహబూబాబాద్ నియోజకవర్గము నుండి 12 మంది అభ్య ర్థులు పోటీలో ఉన్నట్లు తెలి పారు. సువిధ యాప్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు అందించిన 348 కి గాను 234 అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు 94 అనుమతులు తిరస్కరించడం జరిగిందన్నారు. ఈసమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చెవిటి సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ అభ్యర్థి అయిన యశస్విని రెడ్డిని అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. . హరిపిరాల. గ్రామం ఏకపక్షంగా కాంగ్రెస్ అభ్యర్థికి అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి యాశస్విని ఝాన్సీ రెడ్డి సేవలు పాలకుర్తి నియోజకవర్గం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు ఆమె ఇప్పటికే నియోజకవర్గంలో చాలా అభివృద్ధి పని చేసిందని ఆయన అభివర్ణించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ కార్డులను అమలు చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్, రవీందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, యుగంధర్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | నవంబర్ 24, 2023 | www.navatelangana.com

గండ్ర వెకంటరమనారెడ్డిని ఆదరించండి

- గండ్ర కూతురు, కోడళ్ల ప్రచారం



నవతెలంగాణ-గణపురం

నిత్యం ప్రజాసేవకే అంకితమైన భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకట రమ ణారెడ్డిని ఆదరించాలని ఆయన కూతురు ప్రియాంక రెడ్డి, కోడలు గండ్ర వైష్ణవి రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో గండ్ర వెంకట రమణా రెడ్డిని ఆదరించాలని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండ్ర వెంకట రమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే అంకితమయ్యాడన్నాడు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటిసి మోటాపోతుల శివశంకర్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, నాయకులు గుర్రం తిరుపతి గౌడ్, మోటపోతుల చందర్ గౌడ్, మార్క కుమార్ గౌడ్, పోతర్ల మల్లికార్జున్, అంపోజ్వాల రవీందర్ రెడ్డి, నారగాని మోహన్ కట్ల శంకరయ్య, ముప్పిడి శంకర్, వైనాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మున్నూరు కాపు సంక్షేమం కోసం కృషి చేస్తా

- 50లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్
- బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్



నవతెలంగాణ -కాటారం

మున్నూరు కాపు కులస్థుల సంక్షేమం కోసం కృషి చేస్తానని బీఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. కాటారం మండలంలో మున్నూరు కాపు యువత మండల అధ్యక్షులు తోట కోటేశ్వర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు దబ్బేట రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కులస్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కులసంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం కోసం కాటారం మండలం మండలం గారెపల్లి గ్రామానికి చెందిన చీమల రాజయ్య పటేల్ , చీమల వెంకటస్వామి పటేల్ లు వారి తండ్రి చీమల పోచయ్య పటేల్ జ్ఞాపకార్థం కాటారం మండలకేంద్రంలో 15గుంటల భూమిని విరాళంగా ఇచ్చారు. కాగా మున్నూరు కాపు కుల సంఘ నాయకులు చీమల రాజయ్యకు సమ్మేళనం కార్యక్రమం వేదిక వద్ద శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ మున్నూరు కాపు సంఘం కుల సంఘ భవన నిర్మాణం కోసం రూ.50 లక్షల నిధుల కోసం సహకరిస్తానని సమ్మేళనం కార్యక్రమంలో వారు హామీ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మున్నూరు కాపు కులస్తులు ఐకమత్యంతో ఉండి హక్కులను కాపాడుకుంటూ, అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు కులస్థులు అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా మున్నూరు కాపుకు చెందిన తాను పోటీలో ఉన్నానని, తమకు మున్నూరు కాపు కులస్తులంతా సహకరించి భారీ మెజారిటీతో ఆదరించాలని కోరారు. అనంతరం అందరూ కలిసి కట్టుగా కేక్ కట్ చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు దబ్బేట మహేష్, పెండ్యాల సంపత్, కవాల శేఖర్ తోట జనార్ధన్, చీమల వంశీ, కొట్టె రాజేశం, గట్టు రమేష్ బాసాని రవి కాగిత విటల్ రాజబాబు మున్నూరు కాపు కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పుట్ట మధూకర్ గెలుపుతోనే అభివృద్ధి

- విస్తృతంగా ప్రచారం చేసిన మహిళలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తొమ్మిదేండ్లు రాష్ట్రంలో పరిపాలన చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి భరోసా ఇచ్చిందని,సీఎం కేసీఆర్ అంటేనే ప్రజలకు ధైర్యమని, పుట్ట మదును గెలిపిస్తేనే మంథని నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఎన్నికల ప్రచారంలో బాగంగా మండల కేంద్రమైన తాడిచెర్లలో పలు వార్డులు,పంట పొలాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ ను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ఎన్నికల మేనీఫెస్టోలో పొందుపర్చిన పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేసేలా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ప్రతి గహిణికి ఇంటి అవసరాలకు మూడు వేలు, రూ.400లకే గ్యాస్‌సిలిండర్‌తో పాటు కేసీఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లుగా వివరించారు. రాబోయే ఎన్నికల్లో కారు పుట్ట మధూకర్‌ను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంథకానీ చద్రకల, సుంకరి రాణి, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధుకు విశ్వ బ్రాహ్మణ సంఘం మద్దతు

మహాదేవపూర్ : మండల కేంద్రానికి చెందిన విశ్వ బ్రాహ్మణ సంఘం నేతలు భరాస అభ్యర్థి పుట్ట మధు ను మర్యాద పూర్వకంగా కలిశారు. విశ్వ బ్రాహ్మణ సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు గురువారం తెలిపారు. మీరు మళ్లీ ఎమ్మెల్యే కాబోతున్నారని, మీకు అండగా మేముంటామని అన్నారు. సర్పంచ్ శ్రీపతి బాపు, పార్టీ మండల యూత్ అధ్యక్షులు అలీంఖాన్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పుసాల వెంకటస్వామి, మడిపోజు బ్రహ్మం, పోలోజు వెంకటేశ్వర్లు,ఆరెందల సత్యనారాయణ, నాగయ్య, లక్ష్మి నారాయణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధును భారీ మెజారిటీతో ఆదరించాలి

మహాముత్తారం : రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పుట్ట మధు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాజబాబు అన్నారు. గురువారం మహాముత్తారం మండలం లోని ఉట్లపల్లి లక్ష్మీదేవరా తల్లిని మండల ప్రచార కమిటీ కన్వీనర్ పక్కల రాజబాబు దర్శించుకున్నారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అద్భుత పథకాల మేనిఫెస్టోలను వివరించారు. పుట్ట మదన్నను భారీ మెజార్టీతో ఆదరించాలని అన్నారు. యూత్ ప్రెసిడెంట్ ములుగు పల్లి భూతం మధుకర్ పంగ సంపత్, వేల్పుల ప్రభాకర్, శ్రీనివాస్ జంగిడి, బానోత్ రాజు నాయక్, ఊట్లపల్లి వార్డ్ మెంబర్ గాదే సారయ్య పాల్గొన్నారు.

మధన్న గెలుపే లక్ష్యంగా....

మహాదేవపూర్ : మంథని నియోజకవర్గం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో పుస్కుపల్లి వార్డులో గురువారం కాళేశ్వరం మున్నూరు కాపు పెద్దలు, యువత ప్రచారం నిర్వ హించారు. మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధుకర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. మంథని నియోజకవర్గంలో 2014లో గెలిచిన పుట్ట మధుకర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు. అయన సేవ కార్యక్రమాలు వెళ్లకట్టలేవాని అన్నారు. బహుజన బిడ్డ మధునే గెలిపించుకోవాలని, స్వార్థ పూరిత వ్యక్తులను నమ్మర్దన్నారు. 20 ఎన్లు పాలించిన దుద్దుల్లా కుటుంబం ఎం అభివద్ధి చేసిందో చూస్తూనే ఉన్నాం అన్నారు. మళ్ళీ మోసపోయి వారి కుటుంబానికి అవకాశామిస్తే మోసపోయినట్టే అన్నారు. పుట్ట మధును ఆశీర్వదించాలన్నారు. మున్నూరు కాపు కుల పెద్దలు, యువత బొల్లెం రంజిత్, బొల్లెం పవన్, బొల్లెం సాయి, కుమ్మరి రవి తేజ, కుమ్మరి కిరణ్, కుమ్మరి వెంకటేష్, మరిశెట్టి రాజేందర్, మరిశెట్టి సంతోష్, సప్ప సంపత్, సిరంగి రాజు కుమార్, వినయ్, కావేరి చెంద్రు, సుంకరి నగేష్, బొల్లెం రాజా శేఖర్, ఆడప సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





ఆరు గ్యారంటీలపై యూత్ కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని బూత్ నెంబర్ 246లో యూత్ కాంగ్రెస్ నాయకులు గురువారం మంథని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఆదరించాలని కోరుతూ ఆరు గ్యారెంటీ పథకాలపై విస్తతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు గ్యారెంటీ కార్డులు పంచుతూ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీదర్ బాబును గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ జంజర్ల ప్రశాంత్, రావుల రవీందర్ ఇందారపు విష్ణువర్ధన్, బూడిద ప్రకాష్, రాకేష్,తోకల కౌశిక్,నికిల్, కుమార్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలోని రాపెల్లి కోట ఏనుక పల్లి గ్రామాలల్లోగురువారం శ్రీధర్ బాబు గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ దళిత సంఘాల నాయకులు విస్తత ప్రచారం చేశారు. కొయ్యల సత్యం జిల్లల్ల నాగరాజు మోతె సమ్మయ్య, అంబాల దుర్గ ప్రసాద్, అంబాల వెంకటేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ మండలకేంద్రంలో ఎంపీటీసీ మూడవ పరిధిలో సహకార బ్యాంకు చైర్మన్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాపల్లి కోట గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. 6 గ్యారంటీల గురించి వివరిస్తూ గడపగడపకు పర్యటించారు. మహాదేవపూర్ ఎంపిటిసి-3 లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు. మహాదేవపూర్ బూత్ కమిటీ చైర్మన్ తన్నీరు రాఘవేంద్ర, రాపెల్లికోట కాంగ్రెస్ నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

ప్రజల ఆశీర్వాదం కోసం వస్తున్న సీఎం కేసీఆర్ సభకు ప్రజలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మీనరసింహారావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మానస పల్లి వీధిలో కొంతమంది పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు పాల్గొని పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహెూన్నత వ్యక్తి అని తెలిపారు. గతంలో ఆంధ్ర తెలంగాణ కలిసి ఉన్న సమయంలో తెలంగాణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డ విషయం గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు సమచిత న్యాయం కల్పించారన్నారు. ఇదే ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఆంధ్ర తెలంగాణ కలిసిన రోజులే గుర్తుకొస్తాయన్నారు. గతంలో తెలంగాణ అధికారంలో ఉన్నప్పుడు ప్రస్తుతం కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలు వాళ్లకు గుర్తు రాలేదా అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగ జ్యోతిని ఆదరించాలన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న సీఎం సభకు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు వలి బాబు దన్నపనేని కిరణ్ సప్పిడి రాం నరసయ్య ప్రదీప్ రావు కాజా పాషా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: సీఎం కేసీఆర్ హాజరవుతున్న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని రాంనగర్ ఎల్బీనగర్ దుంపలగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచా రంలో బిక్షపతి పాల్గొని మాట్లాడారు. శుక్రవారం ములు గులో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని అన్నారు. బడే నాగజ్యోతిని ఆశీర్వదించాలని, సభను చూసి ప్రతిపక్షాలు దడుచుకునేలా కదలాలని అన్నారు. ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వినర్ లకావత్ చందూలాల్, మండల అధ్యక్షులు అజ్మీరాసురేష్ బండి రాజశేఖర్, నిమ్మగడ్డ నరేందర్, దర్శనాల సంజీవ, రాంబాబు, రమేష్, సుధాకర్, హరిబాబు, సనప కష్టారావు, సర్పంచ్ మోహన్ రాథోడ్, పీఏసీఎస్ డైరెక్టర్ సూదిరెడ్డి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి : పున్నం రవి

నవతెలంగాణ- రేగొండ

కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివద్ధి జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పట్టెం శంకర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించగా ముఖ్య అతిథిగా రవి హాజరై గ్రామంలోని గడపగడపకు తిరుగుతూ భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు ను అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను గ్రామంలోని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరించాలని తెలిపారు. గండ్ర సత్యనారాయణరావును ఎమ్మెల్యేగా చేసేందుకు కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. బీఆర్ఎస్ చేసిన అభివద్ధి శూన్యమని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. భూపాలపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలెపాక సాంబయ్య మేకల బిక్షపతి గండి తిరుపతి ఎడ్ల మల్లారెడ్డి , బోట్ల సుధాకర్, రొంటల సదానందం,ముదురుకోళ్ల సుధాకర్ అన్నారపు బుచ్చిరెడ్డి, బైరి హరీష్, చిరంజీవి, అస్లాం, ఎడ్ల శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కార్యాచరణకు ముందస్తు భద్రత

- జిల్లా ఎస్పీ గౌస్ ఆలం



నవతెలంగాణ -ములుగు

సార్వత్రిక ఎన్నికలు మరికొద్ది రోజులలో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల బందోబస్తు కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం తో పాటు పెద్ద సంఖ్యలో సీఆర్పీఎఫ్ బలగాలను మోహరిస్తున్నారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద, మావోయిస్టు ప్రభాల్యం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక బాలగాలను కేటాయించినట్టు తెలిపారు. జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తానికి ఎన్నికలు జరగబోవు 72గంటల ముందు తీసు కోవాల్సిన చర్యలను వివరించారు. ఎన్నికల సమయంలో అనుకోని సంఘటన సంభవిస్తే వెంటనే దానిని ప్రతిఘటించే ప్రత్యేక రాపిడ్ యాక్షన్ టీంను ఏర్పాటు చేశామని అన్నారు. ఈవీఎంల భద్రత, పోలింగ్ స్టేషన్‌లకు తరలింపు, గిడ్డంగులు తరలింపు వంటి అంశాలపై చర్చించారు. మావోయిస్టుల చర్యలను తిప్పి కొట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్‌ను రూపొందించి నట్లు తెలిపారు.ఎన్నికలకు ఎవరు ఆటంకం కలిగించిన ఉక్కు పాదంతో అణిచివేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ఓఎస్డి అశోక్ కుమార్, ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త్, అదనపు ఎస్పీ సదా నందం, డిఎస్పి డిసిఆర్బి సుభాష్ బాబు, సిఐ పస్రా శంకర్, సిఐ వెంకటాపురం కుమార్, సిఐ ఏటూర్ నాగారం రాజు, సిఐ కమ్యూనికేషన్ రోహిత్, సిఐ ఎస్బి కిరణ్, ఎస్ఐ లు వెంకటేశ్వర్, రాజు, షైక్ మస్తాన్, కృష్ణ ప్రసాద్, ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.



శ్రమజీవుల పక్షాణ పోరాడేది కమ్యూనిస్టులే... : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వెంకటాపురం

శ్రమజీవుల పక్షాణ పోరాడేది కమ్యూనిస్టులే అని సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి గుర్తు చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయం లో ఆయన మాట్లాడారు. నాడు యూపిఏ-1లో 64 మంది వామపక్షాలకు చెందిన ఎంపీలు ఉన్నారని, అందులో 14 మందికి మంత్రి పదవులు ఇచ్చే అవకాశమున్న ప్రజాసమస్యలే ముఖ్యమని వాటిని తిరస్కరించిన పార్టీలు వామపక్షాలని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి అతవిహక్కుల చట్టం సాధించుకున్నామని గుర్తు చేశారు. 2005 నుంచి 2009 దాకా పట్టాలు ఇస్తామని 2014 వరకు అధికారం లో ఉన్న కాంగ్రెస్ అతవిహక్కుల పాత్రలు ఇవ్వలేదని విమర్శించారు. పట్టాలు ఇవ్వక పోగ ములుగు జిల్లాలో 870 మంది ఆదివాసీల పై కేసులు పెట్టి జైళ్లకు పంపిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. దేవుని గుట్ట దగ్గర మధు అనే గిరిజన కుటుంబం పొలం పనులు చేసుకుంటూ ఉంటే పోలీసుల తో కొల్లబొడిచారని గుర్తు చేశారు. జలగలంచ లీక్ అమాయక గిరిజన యువతులను చెట్లకు కట్టేసి హత్యాచారం చేస్తే అటువైపు కన్నెత్తి కూడా చూడని కాంగ్రెస్ కు గిరిజనుల ఓట్లు అడిగే నైతిక విలువ ఎక్కడిదని విమర్శించారు. గిరిజనులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన తునికాకు బోనస్ సొమ్ములు రూ.600 కోట్లు 7సంవత్సరాలకు పైగా ప్రభుత్వం ఇవ్వకపోతే ప్రభుత్వం మెడలు వంచి గిరిజనుల ఖాతాల్లో సీపీఐ(ఎం) పార్టీ పోరాడి జమ చేయించింది అన్నారు. ప్రజా పోరాటాల్లో ముదుండే సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి కారం పుల్లయ్యను ఆదరించాలని కోరారు. వాజేడు మండలంలో ఈ నెల 25న కారం పుల్లయ్య ఆశీర్వాద సభ నిర్వహించనునున్నట్లు తెలిపారు.ఈ సభకు సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్,కేంద్రకమిటి సభ్యులు బి. వెంకట్,రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి కారం పుల్లయ్య హాజరు అవుతున్నారన్నారని విజవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు,మాండల నాయకులు కట్ల చారి, ప్రసాద్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటకలో ఇచ్చిన హామీలు నెరవేర్చాం

- సత్తన్న ప్రజా దీవెన యాత్రలో కర్ణాటక ఎమ్మెల్యే నంజే గౌడ



నవ తెలంగాణ-గణపురం

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చామని తెలంగాణలో కూడా 6 గ్యారంటీ హామీలను నెరవేరుస్తామని కర్ణాటక ఎమ్మెల్యే నంజే గౌడ అన్నారు గురువారం మండలంలోని గొల్లపల్లి, బసవరాజు పల్లి, పరుశురాం పల్లి, రవి నగర్. జంగుపల్లి, ధర్మరావుపేట, నగరంపల్లి కొండంపల్లి, వెంకటేశ్వరపల్లి గ్రామాల్లో సత్తన్న ప్రజా దీవెన యాత్రలో పాల్గొని ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కోత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తాము ఇచ్చిన ఐదు గ్యారంటీని నెరవేర్చినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలిపిన ఆరు పథకాలను నెరవేరుస్తుందని, సత్తన్నను అందించాలని కోరారు. రెండుసార్లు ఓటమి చెందినప్పటికీ ప్రజా సమస్యలను విడనాడకుండా ప్రజల్లో ఒకడై ఉంటున్న నేతకు తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. అభి వృద్ధి పేరుతో అధికార బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే పై విరుచుకుపడ్డారు. కేవలం ఎమ్మెల్యే కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని తెలిపారు. వారు చేసిన ఇసుక మాఫియా అక్రమ దందాలపై అక్రమ నిర్మాణాలపై మండిపడ్డారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించారు. తనను భారీ మెజారిటీతో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, వైస్ ఎంపీపీ అశోక్, సర్పంచులు తాళ్లపల్లి మంజుల భాస్కరరావు, ఆలూరి కుమారస్వామి, ఓద్దుల విజయ అశోక్ రెడ్డి, నాయకులు గండ్ర సత్యనారాయణ రెడ్డి, దూడపాక శంకర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లయ్య, కాల్వ రామ్ రెడ్డి, చింతి రెడ్డి సమ్మిరెడ్డి, బాబు, ముత్యాల రాజయ్య వడ్లకొండ నారాయణ, సుంకరి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం సమస్యలు పరిష్కరిస్తా

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే సీతక్క
- ములుగు జిల్లా ముదిరాజ్‌ల సంఘం ఆత్మీయ సమ్మేళనం





నవతెలంగాణ - ములుగు

ముదిరాజ్ కుల సంఘ సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ములుగు మండల ఇంచేర్ల లోని ఎమ్ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు బొల్లు దేవేందర్, నియోజక కన్వీనర్ చిటమట రఘు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, సాధు శంకర్, అలువాల ఐలయ్య, ఏల శ్రీకాంత్, దండేబోయిన రఘు, గంగుల సాంబయ్య, వెంకటాపూర్ మండల అధ్యక్షులు రెడ్డి నర్సయ్య ల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ముదిరాజ్ కుల సంఘ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క హాజరై మాట్లాడారు. సంఘం జిల్లా కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేయిస్తానని, జిల్లాలోని అన్ని మండల కేంద్రంలో ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తానని, ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి ఆలయాల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం, ఇంతకు ముందు ఉన్న ఆలయాలకు ప్రత్యేక గ్రాంట్లు ఇప్పించి మరమ్మత్తు చేయిస్తానని తెలిపారు. ముదిరాజ్ కులాన్ని బీసీ(డి) బీసీ(ఏ)కు మార్చడం కోసం అసెంబ్లీలో తన గళం వినిపించి కృషి చేస్తానని అన్నారు. ఏజెన్సీ మండలాల్లో ముదిరాజ్ కులానికి కూడా మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇస్తూ వారి ప్రధాన డిమాండ్లను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ముదిరాజ్ కుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమానికి అభయహస్తం ఇవ్వండి : సీతక్క

మంగపేట : ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే కాంగ్రెస్ పార్టీకి ఓటరు మహాశయులు వెన్ను దన్నుగా నిలిచి హస్తానికి ఓటు వేసి అభయ హస్తం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలానికి సీతక్క ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని చుంచుపల్లి, రమనక్కపేట, రాజుపేట, బ్రహ్మణపల్లి, కత్తిగూడెం, దేవనగరం తదితర గ్రామాల్లో పర్యటించారు. సీతక్క పర్యటించిన ప్రతి గ్రామంలో ఆమెకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రజాకారు పాలనను చరమగీతం పాడే అవకాశం రాష్ట్ర ప్రజలకు వచ్చిందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆదరించి అరాచక పాలనను అంతం చేయాలని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఆశా భంగం తప్ప అభివద్ధి ఫలం దక్కలేదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని తెలిపారు. ఇవే కాకా రైతులకు, యువతకు, నిరుద్యోగులకు, వద్ధులకు ఇలా సమాజంలోని ప్రజలందరికి మేలు కూర్చే సంక్షేమ పథకాలెన్నింటినో అమలు చేయనున్నట్లు సీతక్క వెల్లడించారు. మండలంలో ఇదే తన చివరి పర్యటన అని మళ్ళీ మీరు గెలిపించిన తరువాతే వస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు వల్లిపల్లి శివయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, అయ్యోరి యానయ్య, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, ఆది నారాయణ,కర్రి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి

- కాంగ్రెస్ స్కీములను నమ్మి మోసపోవద్దు
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గ్యారెంటీ లేని స్కీములతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని వారితో అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజలకు సూచించారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 21, 22వ వార్డులలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచి భూపాలపల్లిని అభివద్ధిలో ముందంజలో ఉంచానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వైద్యరంగంలో గణ నీయమైన మార్పు రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానలతో పాటు హెల్త్ సబ్ సెంట ర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నీళు , నిధులు, నియా మకాల కోసం సాధించిన తెలంగాణలో గడిచిన పదేళ్లలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో నేను ఎమ్మె ల్యేగా గెలువాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కాదని, మెరుగవుతున్న ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివృద్ధి చెందేందుకే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. మత కల్లోలాతో నిత్యం కర్ఫ్యూల మధ్య ఉండే హైదరాబాద్ ఈ రోజు ప్రశాంతంగా ఉందని అన్నారు. ఐటీ, పారిశ్రామిక రంగంలో దేశంలోనే ముందు వరుసలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్, నీళ్ల, విత్తనాలు, ఎరువుల కోసం అరిగోస పడిన రోజులను ప్రజలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. అలాంటిపార్టీకి ఓటు వేస్తే అరిగోస పడాల్సి వస్తుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రగా మిగా ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, బీసీలకు రూ.లక్ష, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్, జిల్లాకో ఓ మెడికల్ కళా శాల వంటికి ఒక్కటి కూడా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా భూపాలపల్లి మున్సిపాలిటీ కి అనేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితే భూపాలపల్లి పట్టణం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి సిద్దు, గ్రంధాల సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, బీఆర్ఎస్ అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, నాయకులు అల్లూరి కుమార్, లడపాక రమేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2లక్షల రుణమాఫీ..

నవతెలంగాణ-మల్హార్‌రావు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, వ్యవసాయానికి 24 గంటల కరెంట్, మంథని నియోజకవర్గంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఆన్ సాన్ పల్లి,నాచారం,ఇప్పలపల్లి, కొయ్యూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు ప్రజలను మభ్య పెడుతూ పబ్బం గడుపుతున్న కేసీఆర్ ప్రభుత్వం మాయ మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట లక్ష కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. ఇటీవల కేంద్ర బందం వచ్చి రిపోర్ట్ ఇచ్చారని,మేడిగడ్డ కూలిపోయె ప్రమాధం ఉందన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్టుపై ప్రధానమంత్రి మోడీ, కేసీఆర్ నోరు విప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నిత్యావసర ధరలు పెరిగాయని, కాంగ్రెస్ హయంలో రూ.185కే అమ్మ హస్తం పేరిట నిత్యవసర సరుకులు అందజేసినట్లుగా తెలిపారు. కాంగ్రెస్ రాగానే సన్న బియ్యం, అర్హులకు రేషన్ కార్డులు, పార్టీలకతీతంగా ఇస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగనే ఇక్కడ లిఫ్ట్ ఏర్పాటు చేసి రైతులకు నీరందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, మాజీ ఎంపీపీ ఐస్నపు రవి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎస్సిసేల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సర్పంచ్‌లు జగన్ నాయక్, జనగామ స్వరూప బాపు, ఎంపిటిసి ఏనుగు నాగరాని, నాయకులు జంగిడి శ్రీనివాస్, రాజైలు, దేవేందర్, సమ్మయ్య, పాల్గొన్నారు.

కార్తీక మాసం సందర్భంగా నదీ హారతి కార్యక్రమం

వతెలంగాణ-మహదేవపూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకొని కార్తీక శుద్ధ ఏకాదశి మొదలుకొని కార్తీక పౌర్ణమి వరకు ఐదు రోజుల పాటు సాయంత్రం 5 గంటలకుదేవస్థానం నుండి బయలుదేరి గోదావరి నది వద్దకు వెళ్లి నదీ హారతి కార్యక్రమం నిర్వహిస్తారు. అందులో భాగంగా గురువారం సాయంత్రం గోదావరి నదిలో ప్రధాన అర్చకులు త్రిపురారి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉప ప్రధానార్చకులు శ్రీరాంబట్ల ప్రశాంత్ శర్మ, వేద పండితులు బైకుంఠపండా,సుబ్రమణ్య శర్మ ,అర్చకులు నదీ హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్



మహేష్, ధర్మకర్తలు అడపసమ్మయ్య, కామిడి రామ్‌రెడ్డి సూపరింటెండెంట్ బి.శ్రీనివాస్ మరియు గ్రామస్తులు, సందర్శకులు, రాజరాజేశ్వర సేవ సమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

దెయ్యాల వాగు ముంపునకు శాశ్వత పరిష్కారం

కాంగ్రెస్ పార్టీ అశోక్ జిల్లా అధ్యక్షులు పైడాకుల

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని దెయ్యాలవాగు పరివాహక ప్రాంతంలో ముంపు బాధితులకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపుతామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. గురువారం మండలంలోని చల్వాయి బుస్స పూర్ గ్రామాలలో ఆయా గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో విస్తృత ఎన్నికల ప్రచారంలో అశోక పాల్గొన్నారు. మండల కేంద్రం తోపాటు పస్రా గ్రామంలో కూడా ఇంటింటి ఎన్నికల ప్రచారంలో అశోక పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాల అవశ్యకతను ఓటర్లకు వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు. మండల కేంద్రంలోని సి.ఎస్.ఐ. చర్చిలోని క్రైస్తవులతో మాట్లాడి, అలాగే గ్రామస్థులతో కాంగ్రెస్ పార్టీ గురించి ఆరు గ్యారెంటీలు సీతక్క గెలుపును వివరించారు.అనంతరం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ సీతక్క ని అధిక మెజారిటీతో ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రజాసంఘాల నాయకులు సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంథని మార్కెట్ డైరెక్టర్ బోయిని రాజయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పల పల్లి,ఆన్ సాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మండల ఎంపీపీ మల్హర్‌రావు కాంగ్రెస్ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయిని రాజయ్య, తెలంగాణ ఉద్యమకారుడు, వార్డు మెంబర్ దేవేందర్, వారితోపాటు పలువురు చేరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగన్ నాయక్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లకావత్ సవెందర్, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజసమ్మ, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, గ్రామ భూత్ అధ్యక్షుడు వేల్పుల మహేందర్, లాకావత్ తిరుపతి కందుగుల సుధాకర్,డిజె శ్రీనివాస్, మామిడి కొండయ్య పాల్గొన్నారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ ప్రచారం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని చంద్రు పెల్లి గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగింది. అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య, మహిళా మండల అధ్యక్షురాలు బందెల సత్యమ్మ మాజీ ఎంపీపీ గురుశింగ బాపు, మహిళా నాయకురాలు రమా పాల్గొని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. గ్రామ మహిళ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్(పిఏ) సీనియర్ నాయకుడు, తాడ్వాయి పిఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ నాలి నాగేశ్వర్ రావు గురువారం బీఆర్ఎస్ పార్టీ తాడ్వాయి, గోవిందరావుపేట రెండు మండలాల ఇన్‌చార్జి మాజీ ఎంపిటిసి మంకిడి నరసయ్య సమక్షంలో, ములుగు జిల్లా ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు, అభివద్ధి ఫలాలను చూసి బీఆర్ఎస్ లో భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. ములుగు నియోజక వర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి గెలుపు ఖాయమన్నారు. బడే నాగజ్యోతికి ములుగు నియోజకవర్గంలో ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ములుగు నియోజకవర్గం మరింత అభివద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బిఆర్అఎస్ భ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజార్టీతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గౌరబోయిన మోహన్ రావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంత్రాల కమిషన్ ప్రక్రియ అధికారులు అప్రమత్తంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. గురువారం భూపాల్ పల్లి లోని అంబేద్కర్ స్టేడియం సమీపంలో గల సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాల్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారని, అదనపు బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు. భూపాల పల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటికి 25శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు కంట్రోల్ యూనిట్లు వివి ప్యాట్లు కమిషనింగ్ చేస్తున్నామని అన్నారు. భూపాల్ పల్లి అసెంబ్లీ పరిధిలో 792 బ్యాలెట్ యూనిట్లు, 396 కంట్రోల్ యూనిట్లు, 396 వివిప్యాట్ లు కమిషనింగ్ చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాల కమిషనింగ్ చేసే సమయంలో ఈవిఎం వివిప్యాట్ నెంబర్లను ఒకటికి పదిసార్లు పరిశీలించాలని, యంత్రాలను



కమిషన్ చేసి సీల్ చేసే సమయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు అభయ్ నందన్ అంబస్త, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమా దేవి తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలను సందర్శన

భూపాలపల్లి జిల్లాలోని మాంటిసోరి ప్రైవేట్ పాఠశాల ,గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా గురువారం సందర్శించారు. భూపాలపల్లి నియోజక వర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న 141 మంది ములుగు జిల్లా సిబ్బంది తో పాటు పి ఓలు, ఏపీవోలు, ఓపివోలకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి సందర్శన

నవతెలంగాణ - ములుగు



ములుగు జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాన్ని ఎన్నికల సాధారణ పరిశీలకులు సవిన్ బన్సల్, జిల్లా ఎన్నికల అధికారిణి ఇలా త్రిపాఠి గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లా పరిధి లోని ములుగు నియోజక వర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు పిఓలు, ఏపీ వోలు, ఓపి వో లకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించు కోవడానికి వీలుగా ఆయా నియోజకవర్గాలకు చెందిన ఫెలిటిటేషన్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది విధి గా ఓటు హక్కును వినియోగించు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ములుగు రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డిఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగాఓటుహక్కు వినియోగించుకోవాలి : డీఎస్పీ

నవతెలంగాణ -మహాముత్తారం



కుల మతాలకు అతీతంగా నిర్వహించే ప్రజాస్వామ్య పండుగ ఓటు వేయడం అని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు.. గురువారం మండలంలోని బోర్లగూడెంలో కాటారం సీఐ రంజిత్‌రావు, కాటారం అధ్వర్యంలో కార్డన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఓటును హక్కును వినియోగించుకోవాలని అన్నారు. గ్రామంలో అపరిచిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. మావోయిస్టులకు ఎవరు సహకరించకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైఅభినవ్, కాటారం ఎస్సై ప్రసాద్, మహాదేవపూర్, పోలీస్ సిబ్బంది మరియు సిఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

పస్రాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో గురువారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు ప్రారంభించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు పిఎసిఎస్ చైర్మన్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకూడదన్న నిబంధన ఉండడంతో ఆ ప్రాంత రైతులు కొనుగోలు కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు సామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం దళారుల బారిన పడకుండా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. శుద్ధి చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆరబెట్టి కొనుగోలు



కేంద్రాలకు తరలించాలని అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు 2203 కామన్ వెరైటీకి క్వింటాలుకు 2183 రూపాయలు చెల్లించడం జరుగుతుందని నేరుగా రైతుల ఖాతాలో జమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి, తదితరులు పాల్గొన్నారు.

25న ములుగుకి కోదండరాం రాక

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి,

పొలిటికల్ జేఏసి జిల్లా అధ్యక్షులు కత్తెర పల్లి భాస్కర్

నవతెలగాణ - ములుగు

ఈనెల 25న ములుగు జిల్లా కేంద్రంలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్లో నిరుద్యోగుల సమస్యలపై తెలంగాణ పొలిటికల్ జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరామ్ గళం విప్పనున్నారని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కత్తెరపల్లి భాస్కర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో పొలిటికల్ జేఏసీ, కాంగ్రెస్ నాయకులతో గురువారం బొడ్రాయి దగ్గర నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటికి రెండుసార్లు గ్రూప్ 1 పరీక్ష రద్దు అయిందని, పదవ తరగతి ప్రశ్నా పత్రాలు లీక్ అయ్యాయని, ఇంటర్ ఫలితాల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వలన దాదాపు 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. ఉద్యోగం సాధించాలని అహర్నిశలు కష్టపడుతున్న నిరుద్యోగులు సైతం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది అని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబరు 3 ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ కకా వికలం కాబోతుందని డిసెంబర్ 9న తెలంగాణలో క్యాబినెట్ మంత్రిగా ఆదివాసి ముద్దుబిడ్డ, ప్రజా నాయకురాలు సీతక్క ప్రమాణ స్వీకారం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీమాంధ్ర దోపిడీని మించి దోపిడీకి పాల్పడిన కెసిఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. 25న ములుగు లో పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం విచ్చేయుచున్న సమావేశానికి ములుగు జిల్లాలోని మేధావులు, నిరుద్యోగులు, ప్రజలు, ఉద్యమకారులు, రైతులు, మహిళలు, కర్షక కార్మిక వర్గాలు పార్టీలకతీతంగా భారీ ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పుల బిక్షపతి, అహ్మద్ పాషా, ఎల్లావుల అశోక్, ఇమ్మడి రాజు, దూడబోయిన వేణు, ఓం ప్రకాష్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీతక్క గెలుపును ఎవరు ఆపలేరు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

అసెంబ్లీ ఎన్నికలు సీతక్క గెలుపును ఎవరు ఆపలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు చల్వాయి, పస్రా, బాలాజీనగర్ కర్లపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలు గురించి ప్రజలకి తెలియజేస్తూ ప్రచారం నిర్వహిస్తూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కాంగ్రెస్ పార్టీ దేనని మాజీ మంత్రి చందులాల్ పై 23 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీ సాధించిన సీతక్క ఈసారి 50వేల పైచిలుకు మెజారిటీ సాధిస్తుందని అన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సీతక్క చేసిన సేవలను ప్రతి ఒక్కరు గుర్తించుకున్నారని, సమాజ సేవ వరల్డ్ మ్యాగజైన్ బుక్కులో చోటు సంపాదించిందని అన్నారు. తేళ్ల హరిప్రసాద్, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, గోపిదాసు ఏడుకొండలు, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సూరినేని సుధాకర్, కణతల నాగేందర్ రావు, వెంకటేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన హెూమ్ ఓటింగ్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని 17 గ్రామపంచాయతీలలో గురువారం హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా 80 సంవత్సరాలు నిండిన వద్ధులకి మరియు వికలాంగులకు ఇంటివద్ద నుండే ఓటు వేసే సౌకర్యాన్ని కల్పించిన విషయం విదితమే. అందులో భాగంగా మండలంలోని 17 గ్రామ పంచాయతీల పరిధిలో 80 సంవత్సరాలు పైబడిన 16 మంది మరియు ఐదుగురు వికలాంగులు ఇంటి వద్ద ఓటింగ్ సదుపాయాన్ని ఉపయోగించుకున్నారు. చెల్పూర్‌లో ఐదుగురు, నగరం పల్లెలో ఇద్దరూ, ధర్మారావుపేటలో ఇద్దరు, పరశురాం పల్లిలో ఇద్దరు, బసవరాజ్ పల్లి లో ఒక్కరు, గణపురంలో నలుగురు బుద్ధారంలో ఇద్దరు, కర్కపల్లె ఇద్దరు, గాంధీనగర్ లో ఒక్కరు ఓటు వేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు లెక్కల అరుంధతి, ఎమ్మార్వో సతీష్ కుమార్, ప్రిసైడింగ్ ఆఫీసర్ సదానందం, పోలింగ్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రాజు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన బగ్గీ రాజును జాతీయ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఆ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని గురువారం మండల కేంద్రంలో రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జాతీయాధ్యక్షులు ఆర్.కష్ణయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పూజారి సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు శివానంద్, మండల అధ్యక్షులు మాచర్ల సదానందంకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ జోరుగా ప్రచారం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే బీఆర్ఎస్ జోరుగా ప్రచారం నిర్వహించారు. డివిజన్లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు, కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ప్రజలకు తెలియపరుస్తున్నారు. బాలసముద్రం, శ్రీనివాస్ కాలనీలో, హనుమకొండ బస్టాండ్ రోడ్ చౌరస్తా డివిజన్ కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి దాస్యం వినయ భాస్కర్ అత్యధిక మెజారి టీ తో గెలిపించాలని కోరుతూ ఓటర్ల కు కారుగుర్తు డమ్మీ ఈవీఎం లో కారు గుర్తును చూపిస్తూ ఓటు వేసే విధానాన్ని 30 వ డివిజన్ ఇంచార్జి రెంటాల కేశవరెడ్డి శ్రీనివాస్ కాలనీలోని ఓటర్ల ను చైతన్య పరిచారు. ఈ ప్రచార కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పొడిశెట్టి అనిల్ కుమార్ , స్థానిక బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి చేరిన శాయంపేట సర్పంచ్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇటీవల పెద్దకోడపాక సర్పంచి అబ్బు ప్రకాశ్ రెడ్డి, శాయంపేట ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా, అదేబాటలో శాయంపేట సర్పంచ్ కందగట్ల రవి, కో ఆప్షన్ సభ్యులు ఎండి.సాదిక్, మాజీ వార్డు సభ్యులు సామల రవీందర్, నాయకులు వల్బదాసి సదాశివుడు గురువారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు, కర్ణాటక రాష్ట్ర కోలార్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ ఈనెల 30న జరిగిన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు అందరిని కలుపుకొని పనిచేస్తానని భరోసాఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, లక్ష్మీనారాయణ, సదాశివుడు తదితరులు పాల్గొన్నారు.

శిరీష కుటుంబానికి రక్షణ కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నెక్కొండ

నిరుద్యోగుల ఆవేదనను ప్రజలకు తెలియజేయడానికి కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిచిన బర్రెలక్కపై దాడిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామం నుంచి నిరుద్యోగుల తరపున న్యాయం చేయడానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగినటువంటి బర్రెలక్క అలియాస్ శిరీషపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. బర్రెలక్కకు భారత విద్యార్థి ఫెడరేషన్ నెక్కొండ మండల కమిటీ తరఫున మద్దతుగా నిలుస్తామని అన్నారు.

గండ్ర దంపతులపై విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మచ్చలేని నాయకుడని, గండ్ర దంపతులపై ప్రతిపక్షాలు విమర్శిస్తే సహించేది లేదని పిఏసిఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు గండ్ర దంపతులను విమర్శిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి అనేక పదవులు అనుభవించిన వారు స్వార్థంకోసం కాంగ్రెస్‌లో చేరి గండ్ర దంపతుల మీద, బిఆర్ఎస్ నాయకులపై ఇష్టారాజ్యంగా మాట్లాడటం సరికాదన్నారు. ఈ సమావేశంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, నాయకులు గడిపే విజయ్, చల్ల నరసింహారెడ్డి, మస్కే సుమన్, నూనె కిరణ్, దూదిపాల మోహన్ రెడ్డి, చల్ల మహేందర్ రెడ్డి, జూపాక సందీప్, పేద్దన్న, మస్కే కొమురయ్య పాల్గొన్నారు.

ఇందిరాను ఎమ్మెల్యే పదవిలో నిలపాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

మాదిగల అస్తిత్వాన్ని కాపాడుకోవడంకోసం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరను గెలిపించుకోవాలని దళిత సంఘాల నాయ కుడు, దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅన్నికులాల వారు వారి వారి అస్థిత్వాన్ని కాపాడుకోవడం కోసం ఏకతాటిపైకి వస్తున్న సందర్భంలో మాదిగలు కూడా అందరూ ఏకతాటి పైకి వచ్చి, పార్టీలకతీతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాదిగల ముద్దు బిడ్డ సింగపురం ఇందిరా ను గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భైరపాక బాలస్వామి, ఎర్ర సంపత్, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్రకు ప్రజలు మద్దతునివ్వాలి

నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే, భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం అన్నారు. శాయంపేట గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గురువా రం ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడల్ ఈవిఎంతో ఓటు ఎలా వేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్, మాజీ ఎంపిటిసి వినుకొండ శంకరాచారి, గాజె రాజేందర్, దాసరి సమ్మయ్య, మారపల్లి సుధాకర్, మోహన్, కరణ్ బాబు, పాపయ్య, రమేష్, గణేష్, ప్రభాకర్ పాల్గొన్నారు. పెద్దకొడపాకలో ఎంపీటీసీ వావిలాల వేణుగోపాల ప్రసాద్, అమ్మ అశోక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించండి



నవతెలంగాణ-చెన్నారావుపేట

చట్టసభలకు ప్రజల పక్షాన పోరాడే వారిని ఎమ్మెల్యే గెలిపించి పంపడం ద్వారా ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎం సిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలో నర్సంపేట నియోజకవర్గ ఎం సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారపు రమేష్ గెలుపును కాంక్షిస్తూ ఎద్దారపు రమేష్ కెమెరా గుర్తుపై ఓట్లు వేయాలని ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్త నాగరాజు ఎండి అల్లి సాహెబ్ గట్టిగా మొగిలి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత పాముల సుబ్బయ్య మృతి



నవతెలంగాణ-దామెర

దామెర మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన ఎంఆర్పిఎస్ నేత పాముల సుబ్బయ్య (58) గురువారం గుండెపోటుతో ఎంజీఎం ఆసుపత్రిలో మృతి చెందారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మొదటి నుండి ఈయన పాల్గొన్నారు. ఉద్యమంలో గత 29 సంవత్సరాలుగా ఈయన పనిచేసిన వ్యక్తి పాముల సుబ్బయ్య జైలు జీవితం కూడాగడిపారు. ఈయన అంతేక్రియలు శుక్రవారం స్వగ్రామమైన పులుకుర్తిలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

కారు జోరుతో ప్రత్యర్థుల బేజారు... తెలంగాణ నినాదాలతో మార్మోగుతున్న పల్లెలు



నవతెలంగాణ-పర్వతగిరి

ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని ముంజాలకుంటతండా, పెద్దతండా, బూర్గుమళ్ళ, మోత్య తండా, మంగ్యా తండా, రావూర్, అన్నారం షరీఫ్, కల్లెడ, దూప తండా, పర్వతగిరి గ్రామాల్లో వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ పర్యటించి కారుగుర్తుకు ఓటేసి తనను మూడోసారి అసెంబ్లీకి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు గులాబీ పార్టీకి అధికారం ఇస్తే సీఎం కేసీఆర్ నేతత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన చరిత్ర కేవల్ బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని తెలిపారు. 24గంటల కరెంట్, రైతు భీమా ఇస్తూ రైతులను, కళ్యాణలక్ష్మి ఇస్తూ మహిళలను,పెన్షన్లుఇస్తూ వృద్ధులు, వికలాంగులను, ఆదుకోవడమే గాక అనేక సంక్షేమ,అభివద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. 50 ఏళ్లు పాలించిన పార్టీలు ప్రజల సంక్షేమం పట్టించుకోక, కమిషన్లకే పరిమితం అయ్యారన్నారు. 9ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ కారుగుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు రాగానే కొత్త బిచ్చగాడిలా ప్రతిపక్ష నాయకులు గ్రామాల మీద పడి ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు దండు కునే ప్రయత్నం చేస్తున్నారని వారిని తరిమికొట్టి, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, మీ కష్ట, సుఖాల్లో భాగస్వామ్యయ్యే అరూరిని ఆదరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ కమల,మాజీ జెడ్పీటీసీ రాములు, పంతులునాయక్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఏడుదొడ్ల ఇందిర, యశోద, బండి సంతోష్ కుమార్,సంపెల్లి శోభ, చింతపట్ల మాలతి, పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,ఎంపిటిసి లావణ్య,బరిగెల విజయ, నాయకులు జితేందర్ రెడ్డి,సోమేశ్వర్‌రావు,యుగెందర్ రావు, చింతల శ్రీనివాస్, సోమేశ్వర రావు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కావాలంటే కేసీఆర్ ప్రభుత్వం రావాలే : చీఫ్‌విప్ దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

ప్రజలకు సంక్షేమ పథకాలు కావాలంటే మరోసారి టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని అలాగే జిల్లాలోని ఉద్యమకారులందరినీ కంటికి రెప్పల కాపాడుకుంటానని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, హనుమకొండ జిల్లా గొప్ప అధ్యక్షులు చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ గౌడ సంఘం మరియు బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం ఆనందంగా ఉందని అన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో నాలుగు పర్యాయాలు గెలవడం జరిగిందని, మీరంతా కూడా గులాబీ కుటుంబానికి రావడం సంతోషకరమని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో 19 బీసీ కులాలకు భవన నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు.బీసీల కోసం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని న్యూ శాంపేటలో బీసీ భవనం నిర్మాణాన్ని పూలే భవన నిర్మాణం పేరుతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. కర్ణాటక మోడల్ అని చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ ఇస్తున్న ఐదు గంటల కరెంటు కావాలా, 24 గంటలు ఇక్కడ ఇస్తున్నాము కాబట్టి తెలంగాణ రాష్ట్రం మోడల్ కావాలా అనేటువంటి విషయాన్ని ప్రజలు ఆలోచించుకోవాలని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, గోప హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది బీసీ నాయకులు పార్టీలో చేరగా వీరందరికీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్దన్ గౌడ్ సభాధ్యక్షత వహించగా, నాయకులు విద్యాసాగర్, వినోద్, మల్లయ్య తోపాటు తదితరులు పాల్గొన్నగ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘం నాయకులు పులి మోహన్ గౌడ్, అరుంధతి, రమేష్ గౌడ్, మోహన్, భాను ప్రకాష్, అనిల్, బండి నారాయణ, ఆరెల్లి ధనుంజయ్, అంబీర్ శ్రీకాంత్, మోటపోతుల రాజ్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ తో పాటు తదితరులు పార్టీలో చేరారు.

మార్పు రావాలంటే కాంగ్రెస్ రావాలి : చైర్మన్ సామల ప్రదీప్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రజల బాగు కోసం మార్పు రావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ యూఎస్ఏ వర్కింగ్ ప్రెసిడెంట్, ఓవర్సీస్ కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ సామల ప్రదీప్ కుమార్ తెలిపారు. గురువారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాధనలో ఎన్నారైలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. అన్నివర్గాల ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ సిద్ధించిందని, ఇది ఏ ఒక్కరి సొంత ఆస్తి కాదని తెలిపారు. బీఆర్ఎస్ వారు తామే తెలంగాణను తీసుకు వచ్చామని ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల వారిని మోసంచేశారన్నారు. మీదట వారి ఆశలు సాగవన్నారు. పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ పార్టీ వారిచ్చిన హామీల అమల్లో తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగాయని వాపోయారు. టిఆర్ఎస్ అరాచక పాలనకు ప్రజలు అంతమొందించాలన్నారు. బీఆర్ఎస్ పాలన లో విసిగిపోయిన ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ వైపుకు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. ఓవర్సీస్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ ల గురించి కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. రాహుల్ గాంధీ సంతకంతో కూడిన భరోసా కార్డులను ప్రజలకు అందిస్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ డబ్బులు తీసుకోకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. డబ్బులు తీసుకోవడం ఇవ్వడం రెండు నేరమేనని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి ఎస్ రాజ్ కుమార్, కే గురు ప్రసాద్ జి శ్రీ కుమార్ పాల్గొన్నారు.

బర్రెలక్కపై దాడిని ఖండించండి

- ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్



నవతెలంగాణ-మట్టెవాడ

నిరుద్యోగుల ఆవేదనను ప్రజలకు తెలియజేయడానికి కొల్లాపూర్ నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన బర్రెలక్కపై జరిగిన దాడిని ఖండించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ తరుపున ఎస్ఎఫ్ఐ వరంగల్ జి ల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం పెద్దకొత్తపల్లి మండలం మర్రికల్ గ్రామం నుంచి నిరుద్యోగుల తరపున న్యాయం చేయడానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగినటువంటి బర్రెలక్క అలియాస్ శిరీషపై వారి కుటుంబ సభ్యులపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుండగా ఆమెపై ఆమె కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు ఆమె నామినేషన్ వేసినప్పటినుండి వారి కుటుంబ సభ్యులను ప్రలోభాలకు, వేధింపులకు, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఒకవైపు మహిళలకు 33శాతం రిజర్వేషన్ అంటూనే నిరుపేద దళిత అమ్మాయి రాజకీయంగా ముందుకు వస్తే ఇలాంటి ఘటనలకు పాల్పడడం దారుణం అని అన్నారు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల్లో పోటీ చేసే హక్కును కాలరాయడం సరైనది కాదని అన్నారు. ఈ దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని బర్రెలక్క కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని అన్నారు అమ్మ వేసిన నామినేషన్ను విత్ డ్రా చేసుకోవాలని అనేక విధాలుగా బెదిరిస్తున్నారు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేస్తే ఆమెపై దాడి చేయడం సరికాదన్నారు బర్రెలక్కకు భారత విద్యార్థి ఫెడరేషన్ వరంగల్ జిల్లా కమిటీ తరపున మద్దతుగా నిలుస్తామని అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తోంది : డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు, నగర మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని సీతంపేటకు చెందిన పలువు రు బీఆర్ఎస్‌కి చెందిన వార్డుమెంబర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేపు జరగబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్.నాగరాజు చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణవరదరాజేశ్వర్‌రావు పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 2వ వార్డు మెంబర్ మోకెనపల్లి జయమ్మ, 5వ వార్డ మెంబర్ డబొక్క హరిబాబు, 10వ వార్డు మెంబర్ కొడారి రాజేందర్‌తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాడి రాజీవ్‌గాంధీ, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ తోకల లక్ష్మారెడ్డి, తోకల భగవాన్‌రెడ్డి తదితరలున్నారు.

నేతాజీ కళాశాలలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి శివారులోని నేతాజీ ఫార్మసి కళాశాలలో 62వ నేషనల్ ఫార్మసీ వారోత్సవాల సందర్భంగా ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్, ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా నేతాజీ ఫార్మసీ కళాశాల సెక్రటరీ రాకేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని, ప్రతి ఒక్కరు సంవత్సరానికి ఒక సారి అయినా రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబురావు, అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఎండి రావుఫ్, డాక్టర్ పావని, డాక్టర్ భార్గవి లత, డాక్టర్ ధరణి, సునీల్, అనిల్ కుమార్, రవళి, శశాంక, రాధాకష్ణ, హిమబిందు, పల్లవి, శ్వేత విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ ఎన్నికలు మన తలరాతలను మార్చేవి : విజయశాంతి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈ ఎన్నికలు మన తలరాతలను మార్చే ఎన్నికలని ఈ మాఫియ కుటుంబాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్ విజయశాంతి అన్నారు. ప్రజాదీవన యాత్ర హన్మకొండ 6వ డివిజన్ లో జిల్లా లైబ్రరీ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ ఇల్లు (బొక్కల గడ్డ) నుండి ప్రారంభమై గొల్లవాడ, పత్తర్ ఫోడ్ గల్లి, పద్మశాలి వాడ, ముదిరాజ్ వాడ, సయ్యద్ ముస్లిం గల్లి, ఖురేషి గల్లి, గోపి కష్ణ అపార్ట్మెంట్స్ కిషన్ పుర వద్ద ముగిసింది. పాద యాత్ర అనంతరం సాబీర్ హెూటల్ సర్కిల్ వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దతుగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో విజయశాంతి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఎప్పుడైనా వరదలు వచ్చాయా ?ఎంఎల్ఎ, ఆయన అనుచరుల భూఆక్రమణల వల్లనే ఈ రోజు వరదలు వచ్చాయి. వరదలు వచ్చినప్పుడు ఆర్థికంగా నష్టపోయిన బాధితులను కనీసం ఎంఎల్ఎ పరామర్శించారా ? ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోని ఎంఎల్ఏ మనకు అవసరమా కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేళ్ళు అయింది.

ఈ పదేళ్లల్లో అందినకాడికి దోచుకుతిన్నాడు. ఈ పదేల్లల్లో మీరు ఎన్నో కష్ట నష్టాలు అనుభవించారు.చెరువులు ధరణి పేరుతో భూకబ్జాలు, పోదు భూములు, విచ్చల విడిగా బెల్ట్ షాప్ లకు పర్మిషన్ లు, డ్వాక్రా మహిళల డబ్బుల్లో ప్రాజెక్ట్ లలలో నాసిరకం పనులతో వేల కోట్ల రూపాయలు దోచక తిన్నాడు. కేసిఆర్ పెట్టిన ప్రతి సంక్షేమ పథకంలోనూ కేసిఆర్ కు కమీషన్లే కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరు మీద వేల కోట్లు దోచుకున్నాడు కేసిఆర్ ఈ ప్రాజెక్టు వల్ల ఇక్కడ ఎవరూ లబ్ధి పొందలేదు. ఈ ప్రాజెక్టు కేసీఆర్‌కు, అయన కుటుంబానికి ఏటీఎంలా మారిపోయింది.ఇక కూతుర్ వస్తే లిక్కర్ స్కామ్‌లో వేల కోట్ల స్కామ్ సూత్రధారి అయిన కవితను అరెస్ట్ చేయకుండా పాత్ర దారులను అరెస్ట్ చేసి చేతులు దులుపుకున్నారు.తెలంగాణా రాష్ట్రము ఏర్పడ్డాక అవి నెరవేర లేదు.

రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ఇక్కడ వంగల్ పశ్చిమ కాంగ్రెస్ పార్టీ నాయిని రాజేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే మన కళలు సాకారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభారాణి, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పోరేటర్లు తోట వెంకన్న, , పోతుల శ్రీమాన్, జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ రజాలి, డివిజన్ అద్యక్షులు ఏ.శివాజీ, తక్కలపల్లి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ది గెలవాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫీ, మాజీ జెడ్పిటిసి జునుతుల రాంరెడ్డి, సర్పంచ్ కుండే మల్లయ్య లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సిద్దేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సభ్యుడు మాదాసి కుమారస్వామి, కుసుమ నరేందర్, రసమల్ల సతీష్, జున్ను తల శ్రీధర్ రెడ్డి, హంస విజయరామరాజు, మూడు రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-ఐనవోలు

కొండపర్తి గ్రామంలో బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్దన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ ఆదేశాల మేరకు గురువారం కొండపర్తి గ్రామ సర్పంచ్ కట్కూరి రాజమణి బెన్‌సన్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి సర్పంచ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కట్కూరి అనిల్, కట్కూరి సంజీవ, గుమ్మడి సుబ్బరాజుకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్టల సుదీర్ , జిల్లా అత్మ డైరెక్టర్ కట్కూరి రాజు,గ్రామ నాయకులు పిట్టల శ్యాంసుందర్, శేఖర్, రాంబాబు, కొమారస్వామి, అరుణ్, వెంకట స్వామి, శంకర్, సాంభరాజు, సాయిలుయాదవ్, శేఖర్, సుదర్శన్, రాజ కుమార్, అనిల్, అశోక్, కనకసెన, స్వామి, బాబు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ రవీంద్రాచారి మృతి



నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వలబోజు రవీంద్రాచారి గురువారం గుండెపోటుతో వత్తి చెందాడు. ఇండియన్ జర్నలిస్ట్ ఫోరం వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం రామచంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుడపూడి గోపాల్‌రావు, బిల్లా సుధీర్ రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు అమ్య నాయక్, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, వివిధ సంఘాల నాయకులు రవీంద్రాచారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ అన్నాడు.

ఎద్దు పొడిచి రైతు మృతి



నవతెలంగాణ-శాయంపేట

ఎడ్లకు నీళ్లు పెడుతుండగా ఎద్దు బెదిరి కొమ్ములతో గాయపరచగా, గాయపడిన రైతు చికిత్స పొందుతూ మరణించిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన నన్నెబోయిన ఐలయ్య(40) మంగళవారం ఉదయం తనకున్న ఎడ్లకు నీళ్లు పెట్టుచుండగా ఎద్దు బెదిరి పోయి కొమ్ములతో లేబట్టి ఎత్తివేయగా తల లోపల భాగంలో బలమైన గాయమైంది. దీంతో ఐలయ్యను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించినట్లు ఎస్ఐ తెలిపారు. ఐలయ్య భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

చల్లా ధర్మారెడ్డికే మా సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-దామెర

మండలంలోని ఒగ్లాపూర్ గ్రామానికి చెందిన మున్నూరు కాపు కులస్తులు అందరూ గ్రామ ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలుపుతూ మహిళలు కుల పెద్దలు ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు కిన్నెర రమేష్, గ్రామ అభివద్ధి కమిటీ చైర్మన్ కేతిపల్లి శ్రీధర్ రెడ్డి, ఆకుల కోటి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శబాష్ ట్రాఫిక్ హోంగార్డు అశోక్

- ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు
- అభినందించిన ట్రాఫిక్ సీఐ సీతారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

గురువారం నగరంలో కురుస్తున్న వర్షంతో హన్మకొండ-కరీంనగర్ ప్రధాన రహదారిపై రామారం వద్ద ఆయిల్ తారు రోడ్డుపై పడి వాహనదారులు ప్రమాదాలకు గురెవుతున్నారు. విషయం తెలుసుకున్న కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య, ఎస్సై సురేష్‌లు ప్రమాద స్థలంకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.ప్రమాదాల నివారణ కోసం అప్పటికే హన్మకొండ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో పనిచేస్తున్న హెూంగార్డు అశోక్ ప్రమాదానికి కారణాన్ని తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టారు. రోడ్డుపై పడిని చమురుతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని గ్రహించి తారు జారకుండా ఇసుకపోసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. ట్రాఫిక్ హెూంగార్డు పనితీరును పరిశీలించిన కేయూ ఇన్‌స్పెక్టర్ ముసుకు అబ్బయ్య, కేయూ ఎస్సై సురేష్, ట్రాఫిక్ సీతారెడ్డిలు స్పందించి ట్రాఫిక్ హెూంగార్డు అశోక్‌ను అభినందించారు. వాహనదారులు, స్థానికులు వర్షంలో సైతంగా హెూంగార్డు సేవలపై ప్రశంసల వర్షం కురిపించారు.

కారును గెలిపిస్తేనే బంగారు తెలంగాణ సాధ్యం

నవతెలంగాణ-హసన్‌పర్తి

రేపు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి గెలిపిస్తేనే బంగారు తెలంగాణ సాధ్యమని బోడ యుగందర్ అన్నారు. మండల కేంద్రం 66వ డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇల్లందుల సుదర్శన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వర్దన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పుట్ట రవి, ఆరెపల్లి పవన్, మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశరక్షణలో ఎన్‌సీసీ విద్యార్థుల పాత్ర కీలకం



నవతెలంగాణ-హసన్‌పర్తి

దేశ రక్షణలో ఎన్‌సీసీ విద్యార్థుల పాత్ర కీలకమని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల హసన్‌పర్తి ప్రిన్సిపాల్ ఇందుమతి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసు రోడ్డు టీఎస్ఆర్‌జేసీ బాలికల గురుకుల కళాశాలలో 76వ ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని (8టీ) బెటాలియన్ విద్యార్థినీలు హరితహారం క్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలునాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఎన్‌సీసీ కెప్టెన్, కళాశాల ప్రిన్సిపాల్ ఇందుమతి మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధన, ఆత్మవిశ్వాసం పెరుగి జీవితంలో ఉన్నతంగా రాణించగలరన్నారు. దేశ రక్షణలో సైనికుల పాత్ర ఎంత కీలకమో సమాజంలో ఎన్‌సీసీ విద్యార్థుల పాత్ర అంతే కీలకమన్నారు. సమాజంలో సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల కీలకంగా పనిచేయాల్సి అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్క పౌరుడు సమాజ వికాసానికి దోహదపడే శక్తిగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారావు, ఉపాధ్యాయులు సరళారెడ్డి, సదానందం, మహేష్, వ్యాయామ ఉపాధ్యా యుడు ఆకుతోట సాంబయ్య, సీనియర్ అసిస్టెంట్ రమణ, జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్, లైబ్రరీయన్ పొన్నోజు సురేష్, ఏఎన్ఎం మమత, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

స్థానికురాలైన ఇందిరను ఆదరించండి : కర్ణాటక ఎమ్మెల్యే విజయన్



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ఘన్పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానికురాలైన ఇందిరక్కను ప్రజలందరూ ఆదరించి,అధిక మెజార్టీతో గెలిపించాలని కర్ణాటక ఎమ్మెల్యే విజయన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి ఉత్తమ్ రావుదాల్వి, కర్ణాటక ఎమ్మెల్యే విజయన్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఇటీవల కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తుందని భయాందోళనలతో మా రాష్ట్రంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారికి ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో వారికి తగిన బుద్ధి చెప్పాలని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఓటు లేని కడియం శ్రీహరి కర్ణాటక రాష్ట్రంలో కరెంటు కష్టాలతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారని అపోహలను నియోజకవర్గ ప్రజల్లో నింపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియఅమ్మకు జరగబోయే ఎన్నికల్లో మాట తప్పిన కేసీఆర్ కు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. సోనియమ్మ ఇచ్చిన హామీలను కర్ణాటక రాష్ట్రంలో తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా కరెంటు 24 గంటల విషయంలో బిఆర్ఎస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరికి ఆయన మండిపడ్డారు. ఈ నేపద్యంలో శుక్రవారం ఎస్సీ కమిటీ హాల్ నుండి అమరవీరుల స్తూపం వరకు కాంగ్రెస్ భారీ ర్యాలీకి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఆయన రావడం ధర్మసాగర్ లో కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణుల్లో అతిపెద్ద ఉత్సాహన్ని నింపేందుకు ఆయన రావడం కాంగ్రెస్ పార్టీకి గెలుపు కు ముందస్తు పునాదులు పడుతున్నాయని ఆరోపించారు. ఈ భారీ ర్యాలీకి నియోజకవర్గ నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కర్ణాటక నుండి బంద్రు శోభ పిసిసి వైస్ ప్రెసిడెంట్, చారులత ఏఐసీసీ అబ్జర్వర్ ,నాయకులు ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యామిని, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, సీనియర్ నాయకులు బొడ్డు వసంత్ కుమార్, మాచర్ల రవీందర్, మాజీ ఎంపీటీసీలు అంకం రాజకుమారి, జాలిగాపు లక్ష్మి , గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గయ్య, మినుముల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చర్మవ్యాధికి యశోద హాస్పిటల్ లో అరుదైన చికిత్స : డాక్టర్ నవీన్ పోలవరపు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో స్టీవెన్ జాన్సన్ సింధ్రోమ్ కాలేయానికి సంబంధించిన వ్యాధి సోకిన వ్యక్తికి అరుదైన చికిత్స విధానంతో విజయవంతం చేసినట్లు యశోద హాస్పిటల్ డాక్టర్ నవీన్ పోలవరపు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన వరంగల్ జిల్లా చెందిన 37 ఏళ్ల వేణు చర్మంపై దద్దుర్లు, స్కెరా చర్మం పసుపు రంగులోకి మారడం, జ్వరం క్లొడేడ్ సినోసియం వంటి లక్షణాలతో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో అడ్మిట్ అయ్యారని తెలిపారు.చర్మం కాలేయ పనితీరు ప్రభావం శరీరంలోని ఇతర అవయవ వ్యవస్థలను ప్రభావితం చేస్తుండడంతో వేణు పరిస్థితి విషమంగా మారింది అలాంటి పరిస్థితుల్లో తమ హాస్పిటల్ లోని సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, అండ్ అడ్వాన్స్ తెర ప్యూటిక్, ఎండో సోఫిస్ట్ అండ్ ఎండోసోనాలజిస్ట్ మల్టీ డిసిప్లినరీ బందం నిపుణుల సంరక్షణలో స్టీవెన్ జాన్సన్ సిండ్రోమ్ తీవ్రమైన కాలేయ వైఫల్యం సమస్య డాకీ సైక్లిన్ చేత ప్రేరేపించబడినట్లు నిర్ధారించారు. అనంతరం ఫోర్ స్టెరాయిడ్స్ కార్టికో స్టెరాయిడ్స్ ప్రత్యేక మందులతో చర్మ కాలేయ సమస్యలను పరిష్కరించడం కోసం సహాయక సంరక్షణతో పాటు ఇంటెన్సీ చికిత్సను ప్రారంభించి సమగ్ర చికిత్స విధానం ద్వారా పేషంట్ చర్మంపై దద్దుర్లు, శేష్మా ప్రనోత్పత్తి కాలేయ పనితీరు సాధారణీకరణ రిజర్వేషన్ తో పాటు అన్ని రకాలుగా అభివద్ధి చెందింది.

చికిత్స తర్వాత అతని పరిస్థితి స్థిరంగా మెరుగుపడడంతో వేణు డాక్టర్ల బందానికి కతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ డాక్టర్ల బందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ కుటుంబానికి ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం యాదగిరి తల్లి గుర్రం శాంతమ్మ మరణించగా మండలంలోని శివునిపల్లిలో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే మాజీ సర్పంచ్ గుర్రం వెంకటయ్య ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఆకుల కుమార్, గుర్రం యేసు బాబు, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటిసి గుర్రం రాజు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గట్టు రమేష్, జగన్, కొంగర కుమార్, బాబు పాల్గొన్నారు.



కాంగ్రెస్ లో చేరిన తాళ్లపల్లి నరేష్ గౌడ్

నవతెలంగాణ-జఫర్ గడ్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగాపురం ఇందిరా ఆధ్వర్యంలో మండలంలో షాపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి నరేష్ గౌడ్ కాకతీయ విశ్వవిద్యాలయంలో పరిశోధక విద్యార్థుల సంఘం అధ్యక్షునిగా కొనసాగుతూ కాకతీయ విశ్వవిద్యాలయంలో పీహెచ్డీ చేస్తున్న నరేష్ గౌడ్ , గురువారం తన స్వగ్రామం షాపల్లి గ్రామం నుండి సుమారుగా 50 మంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు డాక్టర్ శరత్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి యాదగిరి యాదవ్,బెల్లి రమేష్, కొడారి గట్టయ్య, కొడారి దయాకర్, పడేల భరత్, ఉప్పునుతుల దర్గయ్య,ఉప్పునూతుల అకిల్, శివరాత్రి బన్నీ,యాతం కుమారస్వామి, కుంట వినయ్,తాళ్ళపల్లి రాజు,పడాల శివ,బెల్లి రవి, బెల్లి మహేశ్వరి,ఉప్పునూతుల సునీత,బెల్లి అరుణ,కొడారి సిద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.





కొమ్మూరి గెలుపుకై ఇంటింటి ప్రచారం..

నవతెలంగాణ-బచ్చన్నపేట

కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దాచేపల్లి రాజయ్య మండల కేంద్రంలో గురువారం రోజున ఉదయం లేవగానే ఇంటింటా తిరుగుతూ విస్తత ప్రచారం చేస్తున్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన గడపగడపకు తిరుగుతూ అలాగే రహదారుల గుండా వెళ్లే ఓటర్లను సైతం జాగతం చేస్తూ ఇక్కడి కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఈయన చేసే ప్రచారంతో మండలం కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలతో పాటు ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు సైతం ఆశ్చర్య చకితులవుతున్నారు.

ఇంటినుండే ఓటు వేసిన వైస్ ఎంపీపీ తల్లి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

మండలంలోని తాటికొండ గ్రామంలో వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి తల్లి చల్లా వనజమ్మ వద్ధురాలు ఇంటినుండే ఓటు వేసింది. ఈ నెల 30న జరిగే ఎన్నికలకు గురువారం తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80 ఏళ్లకు పైబడిన వద్ధులు, దివ్యాంగులు, అత్యవసర సర్వీసుల్లో ఉండే ఉద్యోగులు ఇంటినుంచే ఓటు వేసే సౌకర్యాన్ని ఎన్నికల సంఘం కల్పిస్తోంది. దీనిద్వారా పోలింగ్ తేదీ కంటే ముందే ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, ఎన్నికల అధికారులు, బీఎల్ ఓ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ఓ వ్యక్తి మృతి

నవతెలంగాణ-నర్మెట్ట

ప్యాసింజర్ ఆటోను ద్విచక్ర వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నర్మెట్ట మండలంలోని సూర్య బండ తండా గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్సై కే. శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మచ్చు పహాడ్ గ్రామానికి చెందిన కర్ల బుచ్చిరెడ్డి రఘునాథ్ పల్లి నుంచి తన ద్విచక్ర వాహనం పై మచ్చుపహాడ్ కు వస్తుండగా సూర్య బండ తండ వద్ద మచ్చుపహాడ్ వైపు నుండి రఘునాథ్ పల్లి వైపు వెళ్తున్న ప్యాసింజర్ ఆటోను నడుపుతున్న డ్రైవర్ దొంతరబోయిన రాజశేఖర్ అమ్మపురం దానిని అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల ఎదురుగా వస్తున్న బుచ్చిరెడ్డి ద్విచక్ర వాహనం డీ కోని అక్కడికక్కడే రోడ్డుపై పడి తలకు తీవ్ర గాయాలు కాగా మృతి చెందాడు. మృతుడికి ఓ కూతురు, కొడుకు ఉన్నారు. బుచ్చిరెడ్డి భార్య సునీత ఫిర్యాదు మేరకు నర్మట ఎస్సై కన్నబోయిన శ్రీకాంత్ కేసు నమోదు చేశారు.

శ్రీ సాయిబాబా గుడి నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎస్సీ, బిసి కాలనీలో శ్రీ సాయిబాబా మందిరం నిర్మాణానికి గురువారం వేదపండితులు ఉమానాథ్ శర్మ భూమిపూజ నిర్వహించారు. గుడి నిర్మాణ దాత మాజీ జడ్పీటీసీ గంగసాని రంజిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి ముగ్గు పోయించారు.ఈకార్యక్రమంలో సాయిబాబా పునఃనిర్మాణ కమిటీ అధ్యక్షుడి పుల్కరం నాగరాజు, సర్పంచ్ విజయమనోహర్, ఎంపిటిసి భిక్షపతి, కమిటీ కార్యదర్శి,భాస్కర్, సభ్యులు సత్యనారాయణ, మల్లేశం, తిరుమల్లయ్య ,గట్టగల్ల విష్ణు, ఎల్లయ్య, బొయిని వెంకటేష్, వెంకటేష్, సాయిరాం, చందు ,భీమయ్య ,రామచంద్రయ్య, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్‌లో
శివునిపల్లి అభిషేక్‌కు 42వ ర్యాంకు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్)లో మండలంలోని శివునిపల్లికి చెందిన వేముగంటి రాంప్రసాద్, శ్రీదేవిల కుమారుడు అభిషేక్, ఆల్ ఇండియా 42వ ర్యాంకు సాధించి తొలి ప్రయత్నంలోనే ఐఈఎస్ నెగ్గి సత్తా చాటాడు. తొలి నుంచి ఇంజనీరింగ్ విద్యలో ప్రతిభ కనబరుస్తూ వచ్చారు. బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ నాగపూర్ లోని నిట్, ఇంటర్ హైదరాబాద్ ఘట్ కేసర్ లోని నారాయణ జూనియర్ కళాశాల, పదో తరగతి వరకు స్థానిక సెయింట్ థామస్ పాఠశాలలో చదివాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన అభిషేక్ ఈ సర్వీసుకు లక్షమందికి పైగా పోటీ పడ్డ అఖిల భారత సర్వీస్ లో 42వ ర్యాంకుకు ఎంపిక కావడం పట్ల స్థానికంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. గురువారం గ్రామస్థులు, తోటి విద్యార్థులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈకార్యక్రమంలో చిలువేరు నాగేశ్వర రావు, మొగుదుంపురం కిషోర్, సిద్దు, సుతారి శ్రీరాములు, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే యాదవుల సంక్షేమం: బీఆర్ఎస్ అభ్యర్థి కడియం



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

కేసీఆర్ పాలనలోనే యాదవుల సంక్షేమం కలదని నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలోని ఆపార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో కడియం పాల్గొని మాట్లాడారు. గొల్ల, కురుమలు ఆర్థిక, సామాజికంగా అన్ని రంగాల్లో ఉన్నతంగా ఉండాలని కేసీఆర్ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. యాదవ కుటుంబాలకు పెద్దపీట వేస్తూ, కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కులవత్తిని గొర్రెల పెంపకం ప్రోత్సహించడమే కాకుండా, సబ్సిడీపై గొర్రెలను అందించి ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వమని అన్నారు. అందరికీ అందాలనే రెండో విడత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అండగా నిలిచి, ఆర్థికంగా ఆదుకుంటుందని అన్నారు. కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. అందరి సహకారంతో ఇంతటి స్థాయి కల్పించాలని, మరోసారి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అభ్యర్థించారు. రాజకీయ జన్మనిచ్చిన నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి, సేవ చేసుకుంటానని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపక సహకార సంఘం అధ్యక్షుడు బొజ్జ రవీందర్, ఎంపీటీసీ రజాక్, రమేష్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బిక్షపతి, యాదగిరి మిదికొండ సర్పంచ్ నాగారబోయిన మనెమ్మ యాదగిరి, రాష్ట్ర నాయకులు కనుకయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

రోజురోజుకు బీఆర్ఎస్ పై వ్యతిరేకత పెరుగుతుంది: కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

రోజురోజుకు టిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందని స్టేషన్ ఘన పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి సింగపూర్ ఇందిరా అన్నారు. చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల రాజవరం, వాచ్య తండా, మల్కాపూర్ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఈసారి ఎన్నికల్లో పట్టం కట్టాలని ప్రజలు నిర్ణయించుకున్నారని తేల్చి చెప్పారు. కావాలని తనపై విమర్శ చేస్తున్న నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. . అడ్రస్ లేని వాళ్ళు కనీసం ఈ నియోజకవర్గంలో ఓటు హక్కు లేని వారు ఈ తీరుగా



మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. తనపై విమర్శిస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజకీయాలపై ఆధారపడి సంపాదించిన సంపాదన కాబట్టి నేను పంచి పెడతాను నీవు ఆస్తుల్ని పంచి పెడతావా అనీ ప్రశ్నిస్తున్నారు గానీ, కడియం శ్రీహరి హస్తాల్లో బందీ అయిన ఈ నియోజకవర్గ ప్రజల దళిత ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి దళిత బిడ్డ పై ఉన్నదని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు. నియోజక వర్గంలో బీఆర్ఎస్ పార్టీని, అభ్యర్థి కడియంను ప్రజలే తరమికొడతారని అన్నారు. రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో జేబీఎం తరపున చేర్చిన అంశాల గూర్చి చర్చించారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ విశ్వనాథ పూర్ ఎంపిటిసి లలితా శ్రీను బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేబియం చైర్మన్ ఎడ్ల భాస్కర్, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, జీల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, జేబియం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కడియంకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన తెలంగాణ గౌడ సంఘం

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరికి ప్రకటించిన తెలంగాణ గౌడ సంఘంసంపూర్ణ మద్దతు ప్రకటించింది. గురువారం తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్. మండల కేంద్రములో మండల గౌడ సంఘం సమావేశం మండల అధ్యక్షుడు గడ్డం రవీందర్ అధ్యక్షత సమావేశం ఏర్పాటు చేశారు. గౌడ్‌లపై అమితమైన ప్రేమ చూపించే నాయకుడు కడియం శ్రీహరి అని ప్రభుత్వములో కులవృత్తులను ప్రోత్సహిస్తూ అండగా నిలిచిన నాయకుడు కేసిఆర్ అన్నారు. మండలంలో గ్రామాలలో గౌడ కమ్యూనిటీ హాల్ లకు నిధులు, రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాల నిర్మాణంకు ఆర్థిక సహాయం కానీ, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కానీ, విద్యార్థుల ఉన్నత చదువులకై కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం కాని ఇలా అనేక రకాలుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ గౌడ కులస్తులకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు కడియం శ్రీహరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గడ్డం రవీందర్ గౌడ్,జిల్లా నాయకులు గట్టు రమేష్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గట్టు మనోహర్‌గౌడ్ , గౌడ సంఘం మండల నాయకులు తాళ్లపల్లి సుభాష్ గౌడ్,గట్టు రమేష్, గౌడ్



ఎక్స్ ఎన్ పిటిసి పొట్టపురి కృష్ణ గౌడ్, బైరి నాగ రాజుగౌడ్, మేడిపల్లి శ్రీనివాస్ గౌడ్, బోరు కొమురయ్య గౌడ్,చీర చందర్ గౌడ్, సోమయ్య గౌడ్ ,మెరుగు రమేష్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

కడియంకు మద్దతుగా భారీ బైక్ ర్యాలీలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరీ ని బలపరుస్తూ గురువారం వారికి సంఘీభావంగా గ్రామ వ్యాప్తంగా 150 బైకుల తో గ్రామ శాఖ అధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ముఖ్య అతిథిగా భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి పాల్గొని జెండా ఊపి ప్రారభించి వారితో పాటుగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ అభివద్ధి ని చూసి ఆలోచించి ప్రజలు ఓట్లు వేయాలని కోరారు. స్టేషన్ ఘనపూర్ అభివద్ధి ప్రదాత కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకో వాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కెమిడి యా దగిరి , పాక్స్ చైర్మన్ మల్గం శ్రీశైలం, ఎంపీటీసీ కెమిడి బిక్షపతి, మండల పార్టీ ప్ర ధాన కార్యదర్శి గవ్వల మల్లేష్, మండల కో- ఆప్షన్ ఎండీ జాని , సీనియర్ నాయకులు ఎదునూరి వీరన్న, కారంపుడి చంద్రయ్య , ఎడ్ల రాజు , బోయినీ జంప న్న , కెలపు లక్ష్మి నారాయణ , మండల యూత్ అధ్యక్షుడు గట్టగల్ల శ్రీహరి , వేముల శ్రీనివాస్ , బెజ్జం అశోక్ , బొయినీ యకన్న , కిషోర్ , శివ కష్ణా , రంజిత్, కుంటి రామచందర్ తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థి ఇందిర గెలుపుకై బైక్ ర్యాలీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిరా గెలుపు కొరకు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం బైక్ ర్యాలీ సుమారు 300 మంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి,నియోజకవర్గ అద్యక్షుడు బాస్వాగని అనిల్ గౌడ్ మండల యువజన అద్యక్షుడు చిటకొరు సంపత్,కొల్లూరి శివ , బుడిది సదానందం,కరుణాకర్,జిల్లా నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, రమేష్, సమ్మయ్య,సతీశ్,నాగరాజు,300 మంది యువకులు బైక్ లతో పాల్గొన్నారు.

గడపగడప కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ ఫలాలైన ఆరు గ్యారెంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు విస్తతంగా ప్రచారం నిర్వ హించారు. పాలకుర్తి నియోజకవర్గంలో యశస్వినిరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొ ందడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అమలుపరిచే సంక్షేమ ఫలాలను వివరిస్తూ విస్తృ తంగా మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నెమరుగమ్ముల ప్రవీణ్ రావు మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ మాజీ ఉపసర్పంచ్ మోహన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి పట్టణ అధ్యక్షుడు రవీందర్ నాయకులు జగన్ రెడ్డి వంశీ కష్ణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం: వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం చిన్న లక్ష్మారెడ్డి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి అన్నారు మండలంలోని జామ తండా గ్రామపంచాయతీ కి చెందిన మాజీ సర్పంచ్ గుగులోతు భోజ్యా నాయక్ తో పాటు 100 మంది మీట్య తండా గ్రామపంచాయతీకి చెందిన ఉప సర్పంచ్ భూక్యారాములుతో పాటు ఐదుగురు వార్డు సభ్యులు మరో 20 మంది రావన్నగూడెం గ్రామానికి చెందిన కర్నే సాయికుమార్ ఎర్రబెల్లి గూడెం గ్రామంలో పదిమంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరినవారికి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కండువా కప్పి గురువారం స్వాగతించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పథకాలు పేదలకు న్యాయం జరిగే విధంగా ఉన్నాయని కాంగ్రెస్ హయాంలోనే ప్రతి వర్గం అభివృద్ధి చెందిందని అన్నారు అందుకోసమే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ ఎర్రబెల్లి గూడెం డైరెక్టర్ వెంకట్ రెడ్డి దాసరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



పార్థివ దేహాలను దానం చేసేందుకు ముందుకు రావాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

భావి మెడికల్ విద్యార్థుల పరీక్షలకోసం అవసరమైన పార్థీవ దేహాలను దానం చేసేందుకు ముందుకు రావాలని తెలంగాణ నేత్ర, అవయవ, పార్థీవదేహ దాతల అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ పర్కాల రవిందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మబబూబాబాద్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు తాళ్లూరి అంజనీ దేవి మరణానంతరం తన పార్థీవ దేహాన్ని దానం చేసేందుకు అంగీకారం తెలుపుతూ అంగీకారపత్రాన్ని పర్కాల రవీందర్ రెడ్డికి గురువారం అందజేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ వ్యక్తి మరణించాక ఆ వ్యక్తి శవాన్ని కాల్చామో, పూడ్చడం చేసి దశదిన కర్మల పేరిట మిగతా కార్యక్రమాలను పూర్తి చేసి క్రమంగా వారిని మరిచిపోవడం సహజమన్నారు. కాని వైద్య విద్య ద్వారా భవిష్యత్లో ఎందరికో ప్రాణాలు పోసే వైద్య విద్యార్థుల పరీక్షల కోసం పార్థీవ దేహం ఎంతగానో దోహదపడుతుందన్నారు. వారికి శవాలు ఉపయోగపడుతున్న నేపథ్యంలో మరణానంతరం కూడా మన శవాలు పది మందికి ఉపయోగపడేందుకు వీలుగా మనం చనిపోయాక మన మతదేహం మెడికల్ కాలేజీలకు అందించేందుకు రావాలని పిలుపునిచ్చారు. అందుకు తన శవం ఎందరో కాబోవు డాక్టర్ల పరీక్షలకు ఉపయోగపడేందుకు తన బాడీని మహబూబాబాద్ మెడికల్ కళాశాలకు డోనేట్ చేయడానికి ముందుకు వచ్చిన అంజనీదేవి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె సేవగుణాన్ని మెచ్చుకున్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని మరికొందరు అంజనాదేవిని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంజనీదేవి మాట్లాడుతూ.. తనకు స్ఫూర్తి కలిగే కాబోయే వైద్యుల పరీక్షల కోసం తన మరణానంతరం నా పార్థీవదేహాన్ని దానం చేసేందుకు ముందుకువచ్చానని ప్రకటించారు. అందరూ కూడా తన స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు మాట్లాడుతూ పార్థీవ దాహ దానాలకు ప్రతీఒక్కరూ ముందుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెచ్.ఈ.ఓ ఒబిలిశెట్టి రామకష్ణ , సునీత తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా హోం ఓటింగ్

నవతెలంగాణ-మరిపెడ

డోర్నకల్ నియోజకవర్గంలోని 80 సంవత్సరాలు నిండిన వద్ధులకు, అంగవైకల్యం కలిగిన వికలాంగులకు మొదటి రోజు హెూం ఓటింగ్ ను విజయవంతంగా నిర్వహించినట్లు డోర్నకల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం మనము ముందస్తుగానే వారికి సమాచారాన్ని అందించి మరిపెడ ,మండలంలోని 8 రూట్లు, ద్వారా 120 మంది ఓటర్ల తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. చిన్న గూడూరులో మూడు రూట్లు లో 48 మంది, నర్సింహులపేట మండలంలో 3రూట్లు లో 37మంది, దంతాలపల్లి మండలంలో 4రుట్లు ద్వారా 67 మంది హెూమ్ ఓటింగ్ ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నారు. 18 రూట్లల్లో 227 మంది మొదటి రోజు హెూమ్ ఓటింగ్ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సహాయ అధికారులు, ఆయా మండలాల తాహసీల్దారులు, రూట్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి తరలింపును అడ్డుకున్న యువకులు..

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో బోడతండలో అక్రమంగా రేగడి మట్టి నిలువలు చేసి వ్యాపారం చేసుకుంటున్న మోసాలను గురువారం గ్రామంలోని యువకులు అడ్డుకున్నారు. గత ఎండాకాలం వ్యవసాయ భూమి సాగు కోసం వేల ట్రాక్టర్లు మట్టిని స్థానికులు కొందరు గుట్టలు గుట్టలుగా నిలువలు చేసినట్టు యూత్ నాయకులు జినక ఉపేందర్ తెలిపారు. మా గ్రామంలో నిలువ చేసుకున్న రేగడీ మట్టిని స్థానిక నాయకులు అధికార పార్టీ ఎమ్మెల్యే అండతో బీఆర్ఎస్ వార్డు మెంబరు జెసిపి ద్వారా ఈ అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం చెల్లించకుండా అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారని విమర్శించారు. అంతేగాక ఈ మట్టిని మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఇటుక బట్టీలకు వ్యాపారస్తులకు అక్రమంగా తరలిస్తు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుటున్న వైనం నెలకొందన్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన యువకులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే స్పందించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బాధితులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజా పోరాటాలలో చాంపియన్‌గా నిలిచే సీపీఎంను గెలిపించాలి



నవతెలంగాణ-గార్ల

అనునిత్యం పేదలు, కార్మికులు, కర్ష కులకు అండగా ఉంటూ నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిగా ఉన్న దుగ్గి కృష్ణ ను అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ కి పంపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ కోరారు. ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కష్ణను గెలిపించాలని సిపిఎం అధ్వర్యంలో మండల కేంద్రం లో గురువారం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లా డుతూ చిన్నతనం నుండే ప్రజా ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషిస్తున్న దుగ్గి కష్ణ పోడు సాగు దారులకు హక్కు పత్రాలు ఇవ్వాలని పార్టీ అధ్వర్యంలో జరిపిన పోరాటంలో 2 సంవత్సరాలు జైలు జీవితం గడిపారని అన్నారు. పదవుల కోసం పార్టీలు మారే నాయకుల కు ఓట్లు వేయ వద్దని, ఆచరణ సాధ్యం కాని హామిలను గుప్పిస్తున్న పాలక పార్టీల హామిలను ప్రజ లను నమ్మ వద్దని ప్రజల హక్కుల కోసం నిరంతరం పని చేసే దుగ్గి కష్ణ ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో నాయకులు భాగం లోకేశ్వరావు, ఆర్.శ్రీను, జి.వీరభద్రం,కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రధాత దయన్నను భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గ అభివద్ధి ప్రదాత, పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి ఎర్రబెల్లి దయన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండు అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని సాయి నగర్ లో పాలకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత బేడ బుడగ జంగాలు అన్ని రంగాల్లో అభివద్ధి చెందారని అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో కోట్ల విలువ గల భూమిని ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం బేడ బుడగ జంగాలకు దయన్న అందజేయడం గర్వకారణం అన్నారు.బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన జంగాలకు అక్కడ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ లతో ఇక్కడ నివాసం ఉన్నట్టు సర్టిఫికెట్లు ఇప్పించారని, ఎన్నడు లబ్ది పొందని బేడ బుడగ జంగాలు దయన్న హయాంలో లబ్ది పొందాలని అన్నారు. జంగాలను ఏ నాయకులు పట్టించుకోలేదని,దయన్న వచ్చిన తర్వాత రాజకీయంగా అవకాశాలు కల్పించి ప్రజాప్రతినిధులను చేశాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకి బేడ బుడగ జంగాలు మద్దతుగా ఉంటారన్నారు.జంగాలకు దయన్న చేస్తున్న అభివద్ధిని చూసి జంగాల కులానికి చెందిన కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ ఎమ్మెల్యే మంజునాథ్ అభినందించారన్నారు. చెప్పిన మాట నిలబెట్టుకునే దయన్నను రాబోయే ఎన్నికల్లో బేడ బుడగజంగాలు అండగా ఉండాలన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి పాలకుర్తిలో దయాన్నను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి సంగీత రవి, నాయకులు పస్తం హుస్సేన్, పస్తం శ్రీనివాస్, కిన్నెర శ్రీనివాస్, వెంకటేష్, కిన్నెర సురేష్, సీతారాములు, తూర్పాటి కష్ణ, సారయ్య, జానకిరామ్, శేఖర్, వెంకన్న, లక్ష్మీ, తూర్పాటి రమణ, అలివేలమ్మ, ముత్తయ్య అచ్చమ్మ, సంజీవ, అల్లం యాకూబ్, సరోజన, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని జగ్గుతండా గ్రామ పంచాయితీ పరిధిలో ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య గెలుపు కై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 6 గ్యారంటీ పథకాలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా బంజారా తండా వార్డు మెంబర్ మంక్తియ, జగ్గుతండా వార్డు మెంబర్ విజయ, జగ్గుతండా గ్రామ పెద్ద చంద్రు నాయక్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి బయ్యారం ఎంపీటీసీ తిరుమల శైలజ రెడ్డి, బయ్యారం 2 ఎంపీటీసీ తమ్మిశెట్టి కుమారి, జగ్గుతండా సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డిలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలు నచ్చి ఇందిరమ్మ రాజ్యంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీకి చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు, మహిళా నాయకులు కొండపల్లి లక్ష్మీ సిపిఐ నాయకురాలు పద్మా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇర్సులాపురంలో ముమ్మర ప్రచారం..

మండలంలోని ఇర్సులాపురం గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుకే ఓటు వేయాలని ఇల్లందు నియోజకవర్గంలో కోరం కనకయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కేస నిరంజన్, ఏనుగుల రాకేష్, సంపత్ , రాసమల్ల నాగేశ్వరావు, రేఖ ఉప్పలయ్య, మూజి, కష్ణ, బిచ్చ నాయక్, యాకుబ్ రెడ్డి, రాములు, వీరన్న, మల్లయ్య, లింగన్న, సంపత్, కోటేశ్వరావు, నర్సయ్య, సాయి, అనిల్, సాగర్, కొమరయ్య, లివిన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని అయోధ్య పురం గ్రామ పంచాయతీలో గురు వారం వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో రోజా రాణి గారి చేతుల మీదుగా ప్రారంభించారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం రవీందర్ సిసి ఐలయ్య, సీఏ శారద, స్వర్ణ భారతి ధాన్యం కొనుగోలు కేంద్రం పాలకవర్గ సభ్యులు హమాలీలు పాల్గొన్నారు.

ఉదారతను చాటిన స్నేహబంధం

నవతెలంగాణ-ఇనుగుర్తి



వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలా డుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడి కుమారుడు మతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి భార్యకు అందజేశారు. వివరాల్లోకి వెళ్తే... మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్న ఆత్మకూరుకు చెందిన ఎండి సాదిక్ పాషా తన కుమారుడు ఎండి ఆశీఫ్ పాషా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని భార్య ఎం.డి పర్వీన్, కూతురు అరిశీయ కుటుంబానికి 1998-99 పదవ తరగతి బ్యాచ్కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి మతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.50500 వేలును సేకరించారు. ఆ నగదును స్నేహితుని భార్యకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రుల బందం సభ్యులు తమ్మడపెల్లి కుమార్, బొల్లోజు ప్రభాకరాచారి, గంజి అశోక్, యనమల మురళి, జడల సంపత్ ,తాళ్లపల్లి అనిల్ ఇతర స్నేహితులు ఉన్నారు. మానవత దక్పథతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. ముందు తరం వారికి మీ స్నేహబంధం ఆర్థిక సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా ఎండి సాదిక్ పాషా కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు

ప్రతి ఒక్కరు ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్యాంసుందర్, ఎమ్మార్వో మహబూబ్ అలీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని దాశరథి ప్రాంగణంలో దాశరథి ప్రాంగణంలో అంగన్వాడి కార్యకర్తలతో ప్లాకార్డ్స్ ప్రదర్శిస్తూ స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండి ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత తప్పకుండా ఓటేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో యాకయ్య, ఏపీఎం పాపయ్య, అంగన్వాడి సూపర్వైజర్ కవిత తదితరులు పాల్గొన్నారు.